# ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలి : అదనపు కలెక్టర్




సూర్య దినపత్రిక

www.suryaa.com

మంగళవారం 25, జూన్ 2024







# వీధి వీధికి విస్తరించిన మార్వాడీల వ్యాపారం

## ఇబ్బందుల పడుతున్న స్థానిక వ్యాపారస్తులు..

మార్వాడీలు చేయని వ్యాపారం అంటూ లేదు.పాని పూరి నుండి ప్రారంభం అయిన వాల్ల వ్యాపార భాగోతం ప్రస్తుతం బంగారు దుకాణములు ఏర్పాటు చేసే దాకా వచ్చింది.పక్క రాష్ట్రాల నుండి వచ్చి కొందరు వ్యాపారులు నకిలీ బిల్లులు సృష్టించి అటు ప్రభుత్వంకు, ఇటు ప్రజలకు మోసం చేస్తున్నారు అని స్థానిక వ్యాపారులు ఆరోపిస్తున్నారు.బ్రాండ్ వస్తువులను కూడా అతి తక్కువ ధర కు అమ్ముతున్నారు అంటే అసలు, సదరు వస్తువు నిజంగా బ్రాండ్ వస్తువేనా? లేక నకిలీ వస్తువ?అనేది అర్థం కావటం లేదనీ వారంటున్నారు.ప్రతి వ్యాపారం లో వీరు ఆరితెరి పోయారు.ఎవరైనా స్థానిక వ్యాపారస్తుడి వ్యాపారం బాగుంది అంటే ఎంత ఖర్చు అయిన పర్వాలేదు మార్వాడి వ్యక్తి దాని ఎదురుగానే అదే వ్యాపారం ప్రారంభం చేస్తున్నారనీ,అన్ని రకాల వ్యాపారం చేస్తూ స్థానిక వ్యాపారుల పొట్ట కొడుతున్నా సదరు మార్వడీ లకు స్థానిక వ్యాపార సంఘాల వారు అసలు ఎలా సభ్యత్వం ఇస్తున్నారో అర్థం కావటం లేదు అని కొందరు పట్టణ వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నకిలీ బిల్లు,దొంగ జి.ఎస్.టి బిల్లు సృష్టించి వ్యాపారం చేస్తున్న పక్క రాష్ట్రాల వ్యాపారుల పై ప్రభుత్వ శాఖ వారు ఒక కన్ను వేసి స్థానిక వ్యాపారుల నష్టపోకుండా చూడాలని పట్టణ వ్యాపారస్తులు కోరుతున్నారు.

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** ఎక్కడో ఇతర రాష్ట్రం నుండి పొట్టకూటి కోసం ఇక్కడకి వలస వచ్చి చిన్న చిన్న దుకాణాలలో కులీ పని చేసుకునే వారు అనతి కాలం లోనే జిల్లా వ్యాప్తంగా చాప కింద నీరులా వీధి వీధికి విస్తరించారు.ఎక్కడి నుండి వస్తున్నారో తెలియదు.ఎలా వస్తున్నారో తెలియదు కానీ జిల్లాలో మార్వాడీలు చేయని వ్యాపారాలు అంటూ లేవు.చేసే వ్యాపారం ఏదైనా సక్రమంగా చేస్తున్నారా అంటే అది కూడా లేదని విశ్వసనీయ సమాచారం.దొంగ బిల్లులు ,జి.ఎస్.టి లేకుండా బిల్లులు సృష్టించి దొంగ వ్యాపారం చేస్తున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి.



## నూతన కమిషనర్‌గా అభిషేక్ అగస్త్య

సూర్య ప్రతినిధి ఖమ్మం : ఖమ్మం నగరపాలక సంస్థకు నూతన కమిషనర్ వస్తున్నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది కమిషనర్ గా 2020 బ్యాచ్ యువ ఐఏఎస్ అధికారి అభిషేక్ అగస్త్య నియమితులయ్యారు ఈయన సివిల్స్ లో 38 ర్యాంకు సాధించి ఐఏఎస్ కి ఎంపిక అయ్యారు అగస్త్య ప్రస్తుతం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కు అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వస్తున్నారు కాగా ఈయన స్వస్థలం జమ్మూకాశ్మీర్ రాష్ట్రం



రద్దీ పెరుగుతుంది, దుర్వాసన వెదజల్లుతుంది

పైసలు తీసుకుంటున్న.. పనులు చెయ్యట్లే

డబ్బు మీద ఉన్న ప్రేమ ప్రజల ఆరోగ్యంపై లేదు

# దుర్గంధం ఆ ప్రదేశం

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** నిత్యం వేల మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తుంటారు ఇక్కడి నుండి ఇతర ప్రదేశాలకు. చుట్టూ ప్రశాంతమైన వాతావరణం ఈ ప్రాగణంలో ఉన్న.ఒక్క చోటకు వెళ్ళితే మాత్రం బీభత్సమైన అసహ్యం కలుగుతుంది. ఆడ,మగ అనే తేడా ఉండదు,ఆడవారు పైట చెంగుతో ,మగవారు చేతిరుమాలుతో ముక్కులు మూసుకోవాల్సిందే. చేతి రుమాలు లేనివారి పరిస్థితి అవకాశం ఉంటే ఊపిరి బిగపట్టడం, లేదా ఆ కొంచెం సమయం ఆ సువాసనను పంటిబిగువున్న బిగబట్టి పీల్చటమే. ఇదంతా ఎక్కడా అని ఆలోచిస్తున్నారా.ఆగండి అక్కడికే మిమల్ని తీసుకెళ్తాం. అలస్యమవుతుందా పదండి మరి సత్తుపల్లి పట్టణంలోని బస్టాండ్ లోకి.అలా ఇన్ గేట్ నుండి నాలుగడుగులు వేసి ఎడమ చేతి పక్కకు తిరిగారా ఇక చాలు మీకు ఆ సుందరమైన ప్రదేశం సాక్షాత్కరిస్తుంది. నమ్మబుద్ధికాకపోతే ఒక్కసారి ఆ చుట్టుపక్కలకి వెళ్ళండి చాలు మీకే అర్థమవుతుంది. 2లో...

## కేంద్ర రక్షణ శాఖ మంత్రిని కలిసిన ముఖ్యమంత్రి, ఎంపీలు రఘురాం రెడ్డి బృందం

2లో...



## నేడు ఢిల్లీలో ఆర్ఆర్ఆర్ ప్రమాణ స్వీకారం

**హాజరు కానున్న సీఎం రేవంత్ , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**

**ఖమ్మం, సూర్య బ్యూరో:** ఖమ్మం ఎంపీగా గెలుపొందిన రామసహాయం రఘురాంరెడ్డి మంగళవారం పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి.. రాష్ట్ర%శీ%లోనే భారీ మెజారిటీతో రెండో స్థానంలో నిలిచిన విషయం విదితమే. తాజాగా పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో రెండో రోజైన మంగళవారం లోక్ సభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రఘు రాం రెడ్డి తో పాటు తెలంగాణ నుంచి గెలిచిన మరో ఏడుగురు కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఇతర మంత్రులు, ముఖ్యనాయకులు ఢిల్లీ చేరుకున్నారు. రఘురాం రెడ్డి ప్రమాణ స్వీకారం కోసం ఉభయ జిల్లాల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కూడా తరలివెళ్లారు.

# అంగన్వాడి టీచర్లకు మూడు రోజులు ప్రత్యేక శిక్షణ

**ఐసిడిఎస్ సిడిపిఓ చావా కమల ప్రియ**



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ముదిగొండ రైతు వేదికలో నవీకరించిన పూర్వ ప్రాథమిక విద్యా సిలబస్ పై అంగనవాడి టీచర్లకు మూడు రోజులు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ చావా కమల ప్రియ అన్నారు. అంగనవాడి టీచర్ల శిక్షణా కార్యక్రమంలో సిడిపిఓ కమల ప్రియ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని లక్ష్యంతో 2024 -25 విద్యా సంవత్సరం నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో నూతన బోధన విధానాన్ని రూపొందించామన్నారు. చిన్నారులకు క్రమశిక్షణకలిగిన నూతన విద్యా బోధనతోపాటు వారి ఆరోగ్యాన్ని పరీక్షించేందుకు పోషక విలువలు కలిగినఆహారాన్ని అందిస్తామన్నారు. తల్లులందరూ ఈ విషయాన్ని గుర్తించి రెండు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగనవాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైని షాకిర,తనికెళ్ల సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి,ముదిగొండ సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి, బాణాపురం సెక్టర్ సూపర్వైజర్ రాజకుమారి ,చిరుమర్రు సెక్టార్ సూపర్వైజర్ సావిత్రి, బ్లాక్ కోఆర్డినేటర్ షామిలి ,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# శ్రీ వరసిద్ధి వినాయక మందిరం ఏడవ వార్షికోత్సవం



**వైరా.సూర్యమేజర్ న్యూస్ :** వైరా లోని గణేష్ నగర్ లో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక మందిరం ఏడవ వార్షికోత్సవాన్ని 26వ తారీకు బుధవారం నిర్వహిస్తున్నామని మందిరి కమిటీ గౌరవ అధ్యక్షులు పుప్పాల అనంతరామయ్య చైర్మన్ వెంపటి రంగారావు సెక్రెటరీ రంగా సత్యనారాయణ కోశాధికారి మాదినేని లక్ష్మణరావు ఓ ప్రకటనలో తెలిపారు. క్రోధి నామ సంవత్సర జేష్ట మాసం 26వ తారీకు పంచమి బుధవారం రోజున ఉదయం 6:30 గంటల నుండి భక్తుల గోత్రనామములతో పూజా కార్యక్రమాలు మొదలవుతాయని తెలిపారు ఏడు గంటలకు స్వామి వారికి పంచామృత నవరసపల అభిషేకం తదుపరి స్వామివారికి పట్టు వస్త్రాలంకరణ దివ్య దర్శనం ఉంటాయని 8 గంటలకు విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం అఖండ దీపారాధన మండపారాధన అనంతరం 9 గంటలకు గోపూజ 10 గంటలకు నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీ సాయి వాసవి నటరాజ భక్త బృందం వారిచే భజన కార్యక్రమం 11 గంటలకు లక్ష్మీ గణపతి సహిత నవగ్రహ హెూమం వినాయక మందిరంలో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు మహా ప్రసాద వినియోగం ఉంటుందని కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం తిలకించి అన్న ప్రసాదం స్వీకరించి స్వామి వారి కృప పాత్రులు కాగలరని తెలిపారు. భక్తులు అన్నప్రసాద కార్యక్రమమునకు మందిర అభివృద్ధికి తమ శక్తి కొలది ధన ధాన్య వస్తురూపమైన సహాయ సహకారం అందించి మందిర అభివృద్ధికి సహకరించవలసిందిగా పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలి

**వైరా ఐఎఫ్ టియు కార్యదర్శి ఎలదండి బాబు మండల పరిషత్ అధికారికి వినతిపత్రం అందజేత**



**వైరా.సూర్యమేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల నుండి రావలసిన జీతాలను తక్షణమే చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు వైరా ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సోమవారంమండల ప్రజాపరిషత్తు అధికారికి ప్రతినిధి బృందం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు వైరా ఏరియా కార్యదర్శి ఎల్లదండి బాబు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల నుండి జీతాలు రాకపోవటం వలన కార్మికులు అర్ధాకలితో జీవిస్తున్నారని, అనారోగ్యం సంభవిస్తే హాస్పిటల్ లో వైద్యం చేయించుకోవడానికి చేతిలో డబ్బులు లేవని, పిల్లలను చదివించుకోవటానికి కూడా చేతిలో డబ్బులు లేని పరిస్థితి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని, పరికరాలను అందుబాటులో ఉంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి వై పుల్లయ్య,కుదురుపాక దర్గయ్య,గడ్డం లక్ష్మణ్ పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును తలపిస్తున్న పంట కాలువలు

**మున్సిపాలిటీ అధికారులు స్పందించాలి : తెలంగాణ రైతు సంఘం**



**వైరా.సూర్యమేజర్ న్యూస్ :** వైరా రిజర్వాయర్ ఆయకట్టు కు సాగునీరు అందించే పంట కాలువలు డంపింగ్ యార్డు ను తలపిస్తున్నాయి అని మున్సిపాలిటీ అధికారులు పంట కాలువల్లో డంపింగ్ యార్డు గా మార్చ కుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రైతు సంఘం బృందం వైరా కుడి కాలువ పై ఇందిరమ్మ కాలనీ వద్ద చేత్త తో నిండిన కాలువలు పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మునిసిపాలిటీ అధికారులు, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పంట కాలువల్లో చేత్త, పనికి రాని వస్తువులు మందు సీసాలు వేయకుండా నిరోధించడం లేదని పంట కాలువలు విష పదార్థాలతో నిండి ఉంటుంది అని అన్నారు దుర్వాసన వస్తుంది అని పశువులు కూడా నీరు త్రాగడం వల్ల వ్యాధులు బారిన పడే అవకాశం ఉందని మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి పంట కాలువల్లో డంపింగ్ యార్డ్ పూర్తిగా ఎత్తివేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ నాయకులు పైడిపల్లి సాంబశివరావు, గొల్లపూడి ప్రకాశ్ రావు, వారి వెంకటేశ్వరరావు బెజవాడ వీరభద్రం, సామినేని గోవిందరావు, వడ్లమూడి మధు , రాజశేఖరరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# రైతులందరికీ రుణ మాఫీ అందించాలి- సిపిఎం




**మధిర, సూర్య మేజర్ న్యూస్:** షర్తులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ అందించాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బండారు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బోడెపుడి భవనంలో మధిర పట్టణ, రూరల్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యుల రెండు రోజుల శిక్షణ తరగతులు ముగిశాయి. శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో బండారు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమల పరచాలని, రైతులందరికీ ఏ విధమైన షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, మహిళలకు 2500 రూపాయలు అందించాలని, అర్హులందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, సబ్సిడీతో కూడిన ఎరువులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శిక్షణా తరగతుల్లో పార్టీ సభ్యులకు ఏ విధంగా వ్యవహరించాలో భవిష్యత్తులో ఇచ్చిన హామీలను అమలు పరచకపోతే స్థానిక పోరాటాలను ఎలా నిర్వహించాలో పలు అంశాలను బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మండల కుమారి, పట్టణ కమిటీ సభ్యులు పడకంటి మురళి, తలపోల రాధాకృష్ణ, పల్లి కంటి విల్సన్, పట్టణ, మండల కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు మద్దాల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మండల ప్రాథమిక వైద్యాధికారి డా. వేముల స్రవంతి**



**బోనకల్, జూన్ 24 సూర్య (మేజర్ న్యూస్):** వర్షాకాలం సీజన్ లో ప్రజలు ఆరోగ్య రీత్యా అప్రమత్తంగా ఉండాలని మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వేముల స్రవంతి తెలిపారు. సోమవారం ఆమె సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు వహించాలని సూచించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని వ్యవసాయంపై ఆధారపడి జీవించే కుటుంబాలు అనేకం ఉన్నందున ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో వ్యవసాయ కూలీలు కేవలం పనుల్లో నిమగ్నమై ఇంటికి వస్తూ, గృహ నిర్వహణ పనులు చేస్తున్న క్రమంలో చీకటి వేళల్లో విషపురుగులు తిరిగే ప్రమాదం ఉందని, ఆరు బయట విద్యుత్తు లైట్లు అమర్చుకునే విధంగా చూసుకోవాలని, చిన్న పిల్లలను రాత్రివేళలో బయటకు రానీయకూడదని, ఆరోగ్య నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. వర్షాకాలంలో ఆరోగ్య రీత్యా సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, కొత్త, పాత నీరు సేవించడం అనారోగ్యానికి గురికావడం సహజంగా జరుగుతుందని, వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం సీజన్లో ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, పిచ్చి మొక్కల తొలగించాలని, గుంతలు లేకుండా నీరు ప్రవహించేలా కాల్వలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. నీటి నిల్వలలో లార్వా చేరి వ్యాప్తి చెంది దోమకాటు వల్ల అనేక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు తీసుకునే ఆహారం వేడివేడిగా ఉండేలా చూసుకుని ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించి, బయట తినుబండారాలను కొనకూడదని, ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా చూసుకోవాలని ఆరోగ్యవంతులుగా తయారు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# టీ.ఎస్ యుటిఎఫ్ వైరా మండల శాఖ సుడిగాలి పర్యటన



**వైరా.సూర్యరూరల్ న్యూస్ :** వైరా మండలానికి నూతనంగా ప్రమోషన్లు మరియు బదిలీపై వచ్చినటువంటి వివిధ పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఈరోజు టిఎస్ యుటిఎఫ్ వైరా మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యక్షురాలు అనిత దేవి కార్యదర్శి చైతన్య భారతి కన్వీనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించి , పరిచయం చేసుకోవడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పండిట్ పీఈటి పోస్టులు అప్డేట్ చేసి రాష్ట్రవ్యాప్తంగా 11 సంవత్సరాలు గా ఎదురు చూస్తున్న పీడి. యస్ ఏ. ప్రమోషన్ ఇవ్వడం హర్షిస్తుంది. రాబోయే కాలంలో ఖాళీ అయిన పోస్టుల్లో యస్. జీ. టి. లతో నింపాలని కోరడం జరిగింది. పాఠశాలలోని సమస్యలను సేకరించడం జరిగింది. అలానే ఉపాధ్యాయ సమస్యలను జిల్లా, రాష్ట్ర కమిటీల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించడంలో టీఎస్ యుటిఎఫ్ ముందు ఉంటుంది అని మండల కమిటీ తెలిపింది.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**గంజాయి రహిత మధిర కోసం కృషి**
**మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** యువత మత్తు పదార్థాలకు గంజాయికి దూరంగా ఉండాలని మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని అన్నారు. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ఇప్పటికే బృందాలుగా ఏర్పడి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. గంజాయి రహిత గా చేయాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. గంజాయికి బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొంటుందని, దాని వల్ల తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గొప్యంగా ఉంచుతామని అన్నారు. గంజాయి రహిత మధిర కోసం కృషి చేస్తామన్నారు.



# రైతు రుణమాఫీ పట్ల హర్షం

**ఖమ్మం, సూర్య ప్రతినిధి :** ఖమ్మం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ ,నగర మేయర్ పూనకొల్లు నీరజ , జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, మిక్కిలినేని నరేంద్ర , తుపాకుల ఎలగొండ స్వామి, కొత్త సీతారాములు వడ్డే బోయిన నరసింహారావు నాగండ్ల దీపక్ చౌదరి, కార్పొరేటర్లు కమర్తపు మురళి,దుద్దు కురి వెంకటేశ్వర్లు,కొత్తపల్లి నీరజ, పాలెపు వెంకటరమణ, మలీదు వెంకటేశ్వర్లు, మలీదు జగన్,పల్లెబోయిన చంద్రం గజ్జల వెంకన్న, లకావత్ సైదులు,మందడపు మనోహర్,పుచ్చకాయల వీరభద్రం, అబ్దుల్ రషీద్, తాత రఘురాం,బమ్మిడి శ్రీనివాస్,కమతం రామకృష్ణ,పాలకుర్తి నాగేశ్వరరావు, బాణాల లక్ష్మణ్, తల్లాడ రమేష్, కలవకుంట్ల గొపాల్,ధనల వెంకటరమణ నాగుల్ మీరా, గుంటుపల్లి శ్రీదేవి,మేదరమట్ల స్వరూపారాణి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ఖమ్మం,సూర్య ప్రతినిధి :** ఖమ్మ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు క్యాంపు కార్యాలయం నందు కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేసిన నగర మేయర్ పూనకోల్లు నీరజ కమర్తపు మురళి శెట్టి రంగారావు ఆయా డివిజన్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించాలి



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** మండల కేంద్రమైన బోనకల్ గ్రామంలో కొద్ది రోజులుగా ప్రజలు అతిసార వ్యాధికి గురై ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాసరావు అన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజల ఆరోగ్య భద్రతపై దృష్టి సారించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి దామాల కిరణ్ ను కోరారు. పలు రకాల వ్యాధులు ప్రజల బారిన పడకుండా ఆహార అలవాట్ల లో మార్పులు, వ్యక్తిగత శుభ్రతతో పాటు, ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత, గుంతలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా గ్రామంలో మంచినీటి బావులలో బ్లీచింగ్ వేయాలని, వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి కిరణ్ కు అందించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఉప్పర శ్రీను, గద్దె రామారావు తదితరులు ఉన్నారు.

# పంట పొలాలకు వెళ్లే రహదారిని పునరుద్ధరించాలని అధికారులకి వినతి

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని రాపల్లి రెవెన్యూ గ్రామంలోని జాలిముడి దిగువ భూముల్లో ఆక్రమణకు గురైన డొంకదారిని పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహారావు మాట్లాడుతూ.. కొంతమంది రైతులు డొంకదారిని ఆక్రమించుకోవడంతో బ్రాహ్మణపల్లి రైతుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఎన్నో యేళ్లుగా రైతులకు ఉపయోగపడే డొంకదారులను పోలాల్లో కలుపుకోవడం పట్ల అయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యపై రెవెన్యూ అధికారులు తక్షణమే దృష్టి సారించి పంట పొలాలకు రైతులు వెళ్లేందుకు రహదారి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ సహాయ కార్యదర్శి ఆకెన పవన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సుదర్శన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన సుదర్శన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎలోహిమ్ ప్రార్ధన మందిరం వద్ద జరిగిన కార్యక్రమంలో 25 మంది పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్ లను ఫాదర్ జగదీష్ పాల్ చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునేందుకు తోడ్పాటు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పంచాయతీ కార్మికునికి తోటి కార్మికుల ఆర్థిక సహాయం



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** గోవింద్రాల గ్రామపంచాయతి కార్మికుడు బాణోత్ చందర్ గారు అనారోగ్యంతో మృతి చెందగా ఈరోజు వారిదశదిన కార్యక్రమంలో కామేపల్లి మండల కార్మికులందరూ కలిసి తమ వంతు సహాయంగా 5000/-రూపాయలు వారి కుటుంబానికి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో శేషయ్య, మల్లికార్జున్, వెంకటేష్,వంశీ,బద్య, శంకర్, సురేష్,కుమార్ , గుటీయ,తదితరులు పాల్గొనడం జరిగినది.

# మధిర మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్‌గా వేణు



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** మధిర మున్సిపాలిటీ ఇన్చార్జి కమిషనర్ వైరా మున్సిపాలిటీ కమిషనర్ సిహెచ్ వేణు సోమవారం బాధ్యతలు చేపట్టారు. మధిర మున్సిపాలిటీ ఫుల్ టైం కమిషనర్ మహమ్మద్ షఫీ ఉల్లా సెలవులపై వెళ్ళటంతో వైరా మున్సిపాలిటీ కమిషనర్ వేణు కు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. ఇంచార్జ్ కమిషనర్ గా వచ్చిన వేణుకు మునిసిపల్ సిబ్బంది పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

# ఇంటర్ బెటర్ మెంట్‌లో ఆర్జేసికి జిల్లా టాప్ మార్కులు

**ఖమ్మం, సూర్య అర్బన్ న్యూస్ :** ఇంటర్మీడియట్ బోర్డు సోమవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి సంవత్సరం బెటర్ మెంట్ ఫలితాల్లో ఖమ్మం అర్జేసి జూనియర్ కళాశాల విద్యార్థి పి.కార్తీక్ సత్తా చాటి సి ఈ సి విభాగం లో 472/500 మార్కు లతో జిల్లా టాప్ మార్కులు సాధించినట్లుకళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.ఈ మేరకు ఉత్త మ ఫలితాలు సాధించి న విద్యార్థి నీ ఆయన అభినందించారు.అనంతరం కృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు.తమ కళాశాల లో విద్యతో పాటు విద్యార్థికి ఆసక్తి గల రంగాల్లో శిక్షణ ఇస్తూ వారి అభివృద్ధి కి పాటు పడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు వుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యాచరణ రూపొందించిందని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి, ఇంచార్జి టి. ఉపేందర్ లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు....



# అగ్రికల్చర్ డ్రోన్ల పనితీరును పరిశీలించిన కలెక్టర్ జితేష్ పాటిల్





కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)– గోదావరి వరదల నుంచి ప్రజలను రక్షించేందుకు సరికొత్తగా వినియోగించనున్న అగ్రికల్చర్ డ్రోన్ల పనితీరును జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సోమవారం ఐడిఓసి ప్రాంగణంలో పరిశీలించారు. ఖమ్మం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన డ్రోన్ పనితీరుపై డెమో విధానాన్ని, అదేవిధంగా పలువురు గజ ఈతగాళ్లు వరదల సమయంలో చేపట్టనున్న రక్షణ చర్యలను సైతం కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలో వరదలు తాకిడి అధికంగా ఉంటుందని ఇందుకోసం ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా సరికొత్తగా అగ్రికల్చర్ డ్రోన్లను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రజలను వరద ముంపు నుంచి రక్షించేందుకు ఈ డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడనున్నాయని అన్నారు. వరదల్లో కొట్టుకపోతున్న వ్యక్తులను రక్షించేందుకు అగ్రికల్చర్ డ్రోన్లను ఉపయోగిస్తామని, అదేవిధంగా వరదల్లో చిక్కుకుపోయిన వ్యక్తులకు మంచినీటితో పాటు ఆహార పదార్థాలను వీటి ద్వారా అందిస్తామని తెలిపారు. ఈ డ్రోన్ 90 మీటర్ల ఎత్తు, 250 మీటర్ల దూరం వరకు ఎగిరే అవకాశం ఉందని దీని ద్వారా వాగులు,లో లెవెల్ వంతెనల చిక్కుకుపోయిన వ్యక్తులకు తాళ్లను పంపి వారిని రక్షించవచ్చునన్నారు. అగ్రికల్చర్ డ్రోన్లను వినియోగించే విధానంపై సిబ్బందికి సరైన అవగాహన కల్పిస్తామని చెప్పారు. వరదల సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తినష్టం జరగకుండా చూడాలన్నదే ప్రధాన ధ్యేయమన్నారు. అధికారులు వరదల సమయంలో అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు సంబంధించిన అన్ని రకాల ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఫిషరీస్ ఏడి వీరన్న, ఏఓ గన్యా,ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ పాటిల్







కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–కొత్తగూడెంలోని ఆర్డీవో కార్యాలయం పక్కన ఉన్న ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వీవీ ప్యాడ్స్ లో స్లిప్పుల తొలగింపు, అడ్రస్ టాక్స్, ధర్మల్ పేపర్స్ రిమూవల్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీ ఫ్యాడ్స్ నిల్వ ఉంచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్ట భద్రత కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గోడౌన్ పక్కన ఉన్న పాత బిల్డింగ్ ను పూర్తిగా తొలగించి ఆ ప్రదేశంలో ఎన్నికల ప్రక్రియ సమయంలో కావాల్సిన షెడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈవీఎంలు, వీవీ ఫ్యాట్ లు పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు దారా ప్రసాద్, రంగా ప్రసాద్, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, బిఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రా కామేష్, ఆమ్ ఆద్మీ, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత రామచంద్రయ్య మృతి కి సానుభూతి తెలియజేసిన లక్ష్మణ్ రావు.



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు మండలపరిధిలోని కూనవరం గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వర్గీయ సకిని రామచంద్రయ్య మృతికి చింతిస్తూ వారి కుటుంబానికి వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణ్ రావు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టం నారాయణ దొర, వల్లభనేని రమణ, కొమరం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపికలు

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–మండల కేంద్రం అశ్వారావుపేటలో సోమవారం క్రీడా పాఠశాలలో 6వ తరగతిలో చేరుట కొరకు జిల్లాస్థాయికి ఎంపికలు నిర్వహించారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పి హరిత ఈ ఎంపికల ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలస్థాయిలో ఎంపికైన విద్యార్థులను జిల్లాస్థాయికి పంపిస్తామని అక్కడ ఎంపిక చేసి రాష్ట్రంలోని హకింపేటలో గల క్రీడా పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశం కల్పిస్తారని అన్నారు. ఈ పోటీలలో మండలం నుండి జిల్లాకు ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఇటిలు కొర్రాజులు, కుమారి, పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు, సిసిఒ మహబూబ్, ఐఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.



# రైతన్న కష్టాన్ని అర్థం చేసుకున్న సిఎం రేవంత్‌రెడ్డి

### –రైతుల ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్) – రైతులకు ఒకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేసిన నేపథ్యంలో మండల కేంద్రం అశ్వారావుపేటలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశానికి వెన్నుముక అయిన రైతన్నను, రైతన్న కష్టాన్ని అర్థం చేసుకున్న ఏకైక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మనస్ఫూర్తిగా రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం ధన్యవాదాలు తెలియజేస్తుందన్నారు. ఎందుకంటే గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఒకేసారి రూ. 2లక్షల రూపాయలు రుణమాఫీ కల్పించడం సంతోషకరమైన విషయమన్నారు. పంటల పెట్టుబడి సమయంలో రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. మాట ఇచ్చి మడమ తిప్పకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు బిడ్డలను ఆదుకున్న రేవంత్ రెడ్డికి అశ్వారావుపేట మండలం కాంగ్రెస్ పార్టీ కమిటీ నుండి పాలాభిషేకం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటి అమలు చేస్తారని కొందరు చేస్తున్న అసత్య ఆరోపణలు నమ్మవద్దని అన్నారు. కాగా పార్టీలకు అతీతంగా రైతన్నలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మోగళ్లపు చెన్నకేశవరావు, జేష్ట సత్యనారాయణ చౌదరి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె పాషా, సత్యవరపు బాలగంగాధర్, మేక అమర్‌నాద్, కోడూరి శ్రీనివాసరావు, ఎస్‌కె బాజీ, ముల్లగిరి కృష్ణ, మందపాటి వెంకన్న, సర్దార్, అంజిబాబు, షరీఫ్, గద్దల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## అడవి పంది మాంసం స్వాధీనం చేసుకున్న అటవీ అధికారులు

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని భీమునిగూడెం గ్రామ సమీపంలో ఉన్న పామాయిల్ తోటలో అడవి పంది మాంసం విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారంతో రేంజ్ అటవీ అధికారి కరుణాకర్ చారి ఆదేశాల మేరకు డిఆర్‌ఓ జయరాం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పామాయిల్ తోటలో సుమారు రెండు కేజీల అడవి పంది మాంసాన్ని, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అటవీ అధికారుల రాకను పసిగట్టిన మాంసం విక్రయిస్తున్న విక్రయ దారులు అక్కడి నుండి పరారయ్యారు. ఈ క్రమంలోనే దమ్మపేట అటవీ అధికారి కరుణాకర్ చారి సంఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ప్రతీపల్లెను ప్రగతివైపు ఉరకలు వెయిద్దాం





పాల్వంచరూరల్,సూర్య(మేజర్ న్యూస్) – ప్రతీపల్లెను ప్రగతివైపు ఉరకలు వెయిద్దాంని కొత్తగూడెం శాసనసభ్యులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఉలవనూర్ అడ్డ రోడ్డు లక్ష్మీదేవిపల్లి పంచాయతీ పరిధిలో వజ్జ వాసు, వజ్జా కృష్ణ, మహాకాళీ తిరుపతిరావు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి పార్టీకండివా కప్పి ప్రాధమిక సభ్యత్వాన్ని నాయకులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా రహదార్లు, తాగునీటి సమస్యకు త్వరలో శాశ్వత పరిస్కారం చేపడతామని అన్నారు. పేదల సాగులో ఉన్న పోడు భూములపై హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఫారెస్ట్ అధికారుల కవ్వింపు చర్యలు మానుకోవాలని సాగులో ఉన్న పోడు భూముల జోలికి వెళ్తే సహించబోనని హెచ్చరించారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిస్కారంకోసం కృషిచేస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిస్కారమే సిపిఐ ఏకైక అజెండా అని, పల్లెజనం కష్టాలు గుర్తించేది కమ్యూనిస్టు పార్టీనే అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, రెస్సు ఎల్లయ్య, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, ముత్యాల కిరణ్, వేములపల్లి శ్రీను, ఇట్టి వెంకట్రావు, వైఎస్ గిరి, ఎరుకుల వెంకటేశ్వర్లు, వేములపల్లి శేఖర్, మాజీ సర్పంచ్ భూక్యా విజయ్, జకరయ్య, ఎస్ కే పాషా, ఆవుల సతీష్, అమృత్తరావు, రంగారావు, వెంకటరమణ, బాబు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెం.76 పునరుద్ధరణ జరిగేనా...




చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం మున్సిపాలిటి పరిధిలో ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్న ఇండ్ల యజమానులకు క్రమబద్దీకరణ పట్టాలు అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వరకు అమలు చేసిన జీవో నెం.76 ను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించేనా.... అని ప్రశ్నాలు తలెత్తుతున్నాయి. మున్సిపాలిటి పరిధిలోని ఇండ్ల స్థలాలను క్రమబద్దీకరించే క్రమంలో గత ప్రభుత్వాలు ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్న పట్టాలు పంపిణి చేయడమే కాకుండా నివాసముంటున్న ఇండ్లకు హక్కుపత్రాలు ఇవ్వడం జరిగింది. 2005 లో ఆనాటి ప్రభుత్వం జీవో నెం. 373 ని అమలు చేసి పట్టాలు పంపిణి చేయడం జరిగింది. అయితే సింగరేణి సంస్థ ఆధీనంలో ఉన్న సర్వే నెం.41, 42, 43 లలో ఉన్న భూమిని ప్రభుత్వానికి ఆ సంస్థ యాజమాన్యం తిరిగి బదలాయించింది. ఆ స్థలాల్లో సింగరేణి సంస్థను ఆధారం చేసుకొని ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుండి వలస వచ్చి వ్యాపారాలు చేసుకోవడంతో పాటు కూలీనాలీ చేసుకొని జీవనం గడుపుతున్న ఎన్నో కుటుంబాలు స్థిర నివాసాలు ఏర్పరచుకొని నివసిస్తున్నారు. దీనిని గమనించిన మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు 2005 లొ ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పట్టాల పంపిణి చేపట్టారు. జీవో నెం.373 ప్రకారం ఇండ్ల యజమానులకు పట్టాలు పంపిణి చేస్తామని ప్రకటించడంతో మున్సిపాలిటీ పరిధిలో నివాసముంటున్న సుమారు 11325 మంది యజమానులు దరఖాస్తు చేసుకోవడమే కాకుండా ఆ జీవోలో ప్రకటించిన నియమ నిబంధనల ప్రకారం మున్సిపాలిటికి బకాయిలు ఉన్న ఇండ్ల పన్నులు, పంపు బిల్లులు చెల్లించడమే కాకుండా నివాస ప్రాంతాల్లో గజం స్థలానికి రూ.8/- లు వ్యాపార కూడళ్ళలోని ఇండ్లకు గజానికి రూ.15/- ల చొప్పున చెల్లించి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ సమస్యపై రెవెన్యూ అధికారులు యుద్ధప్రాతిపదికన వార్డుల్లో తిరిగి ఇండ్ల స్తలాలు కొలతలు వేయించడమే కాకుండా ప్రభుత్వానికి చెల్లించాల్సిన డబ్బు ఎంతో వివరంగా తెలియచేశారు. అదేసమయంలో సుమారు 4 వేల ఇండ్ల యజమానులకు పట్టాలు పంపిణి చేశారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన కూనంనేని సాంబశివరావు హయాంలో కూడా సుమారు 3 వేల మంది పట్టాలు పంపిణి చేయించడం జరిగింది. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన జీవో నెం.76 ద్వారా మరో 3 వేల మందికి పట్టాల పంపిణి చేయడం జరిగింది. 2005 నుండి 2024 వరకు కుటుంబాలు పెరగడమే కాకుండా గతంలో దరఖాస్తు చేసుకున్న 11325 కాకుండా మరో 8 వేలకు పైగా కుటుంబాల వారు నూతనంగా ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్నారు. జీవో నెం.76 ద్వారా పట్టాలు పంపిణి చేస్తున్న నేపథ్యంలోనే సాధారణ ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే పట్టాల పంపిణి ప్రక్రియ నిలిచిపోయింది. ఎన్నికల కోడ్ పేరుతో నిలిచిపోయిన సదరు ప్రక్రియ తిరిగి ఎప్పుడు అమలు చేస్తారోనని ఇండ్ల యజమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. వివాదస్పదం లేని కుటుంబాల వారికి పట్టాలు పంపిణి చేసినప్పటికి వివాదస్పదంలో ఉన్న కుటుంబాల వారికి కూడా సమస్యను పరిష్కరించి పట్టాలు పంపిణి చేయాల్సిన పరిస్తితి కూడా ఉంది. ఈ సమస్యను పరిష్కరించాలని ప్రస్తుత ఎమ్మెల్యే కూనంనేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు పలువురు వ్యాఖ్యనిస్తున్నారు. అంతేకాకుండా నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలతో పాటు మండలాల పరిధిలో కూడా నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి తీసుకువెళ్లినట్లు తెలిసింది. ప్రధాన సమస్యగా ఉన్న జీవో నెం.76 ను పునరుద్ధరింపచేసి త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని అర్హులైన ఇండ్ల యజమానులు కోరుతున్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను చెల్లించాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో సోమవారం గుండాల ఎంపీడీవో సత్యనారాయణకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి యాసారపు వెంకన్న మాట్లాడుతూ నిత్యం గ్రామాలలో పారిశుద్ధ పనులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు గత 6 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం నెలకు రూ 27వేలు ఇవ్వాలని, ఆదివారం సెలవు అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు బాల్య కిరణ్, కందగట్ల ప్రవీణ్, ఆదినారాయణ, చింత నరసన్న, బొమ్మెర లక్ష్మి, కొప్పుల రాణి, గుర్రం విజయ్ రాజు, చీమల సమ్మయ్య, ఈసం సుజాత తదితరులు పాల్గొన్నారు.

## హై లెవెల్ వంతెన ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –మండలంలోని కొడవటంచ గ్రామం దగ్గర కిన్నెరసాని (ఏడు మెలికల వాగు)పై హై లెవెల్ వంతెన ఏర్పాటు చేయాలని, ఏడు మెలికల వాగు చెక్ డ్యాం పై వేసిన ఇసుక మేటలు తీసేయాలని, కొడవటంచలో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, జిసిసి రేషన్ షాప్ కూడా ఏర్పాటు చేయాలని సోమవారం గుండాల జడ్పిటిసి వాగబోయిన రామక్క ఆధ్వర్యంలో కొడవటంచ,పాలగూడెం, నాగారం గ్రామస్తులతో కలిసి కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గుండాల జడ్పిటిసి వాగబోయిన రామక్క మాట్లాడుతూ వర్షాకాలం వస్తే కొడవటంచ, నాగారం, పాలగూడెం గ్రామాల ప్రజల కష్టాలు వరుణాతీతం అని, వర్షం అధికంగా కురిస్తే ఈ గ్రామాలు జలదిగ్బంధనములో చిక్కుకుంటున్నాయని, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు అనేక కష్టాలు పడుతున్నారని ఈ సమస్యలను వెంటనే ప్రభుత్వం, పై అధికారులు స్పందించి పరిష్కారం మార్గాలు చూపాలని కోరారు. కలెక్టర్ ని కలిసిన వారిలో కోడవటంచ, పాలగూడెం, నాగారం గ్రామస్తులు పర్శిక రవి, పటేల్ యానయ్య, ఈసం మల్లయ్య, వజ్జ మంగయ్య, ఈసం రమేష్, మోకాళ్ళ సుధాకర్, చీమల వసంతరావు, ఈసం ఆనంద్, చీమల నవీన్, ఈసం గోపయ్య, చీమల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య మృతి

**–నివాళులర్పించిన ఎమ్మెల్యే తెల్లం, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు**

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) మండలపరిధిలోని కూనవరం వాస్తవ్యులు ప్రముఖ డోలు వాయుధ్యాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహిత సకిని రామచంద్రయ్య మరణించారు. కాగా విషయం తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య రామచంద్రయ్య పార్థివ దేహానికి నివాళు లర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వర్లు, నాయకులు పుచ్చకాయల శంకర్, ముత్తినేని వాసు,వేములపల్లి కృష్ణార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



# ఆసరా పెన్షన్లు పెంపుదల ఎప్పుడు

**- నేటి వరకు వృద్ధులకు అందని పెన్షన్లు**
**- కాంగ్రెస్ నేతలిచ్చిన హామీలు అమలయ్యేదెన్నడూ....**



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - జీవిత చర్మంకంలో ఉన్న వృద్ధులు ఎవ్వరిపై ఆధారపడకుండా సుఖంగా జీవించాలనే యోచనతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ముందు ఆసరా పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీలు నేటికి అమలు కాకపోవడంతో వృద్ధులు, వికలాంగులు, వింతంతువులు ఎప్పుడొస్తాయా... అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన 6 గ్యారెంటీల అమల్లో ఒకటి రెండు మినహా మిగిలినవి అమలు చేయకపోవడంతో సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఎవరైనా ఇస్తానంటే ఆశగా ఎదురుచూస్తారు కొడతానంటే భయంతో పారిపోయే పరిస్థితి ఉంటుందన్న చందంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్లు ప్రస్తుతం ఇస్తున్న రూ.2016/- లకు బదులు రూ.4000/- లకు పెంచి ఇస్తామని ఇచ్చిన హామీ అమలు చేయకపోడంతో ఆసరా పెన్షన్‌దారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పెంచుతామన్న ఆసరా పెన్షన్లు పంపిణి చేయడం ఎలా ఉన్న జూన్ నెలలో మొదటి వారంలోపు చెల్లించాల్సిన పెన్షన్ రూ.2016/- లు కూడా నేటి వృద్ధులకు చేతికి అందకపోవడంతో ఎలా బతకాలిరా... బాబు అంటూ దేవుడికి దండం పెట్టుకోవడంతో పాటు ఆకాశం కెల్లి చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది ఆసరా పెన్షన్లు పొందుతున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ఎప్పుడు నెరవేరుతుందా... అని ఆశగా ఎదురుచూడటం తప్ప సదరు విషయంపై ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక దిక్కుతోచని స్థితిలో కొట్టు మిట్టాడుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటి పరిధిలో సుమారు 6 నుండి 8 వేల మంది లబ్దిదారులు పెంచుతామన్న రూ.4000/- అమలు కాకపోగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందించేటటువంటి రూ.2016/- కూడా అందకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పిల్లలున్న ఆసరా పెన్షన్‌దారులు కుటుంబసభ్యులతో సూటిపోటి మాటలు పడలేక ఇక్కట్లకు గురవుతున్నారు. దిక్కుమొక్కులేని పెన్షన్‌దారులకు ప్రభుత్వం నుండి పంపిణి చేస్తున్న పెన్షన్ పైకం అందక ఎంతోమంది పూటకు తిండి లేక అలాగే కూలీనాలీ చేసుకోలేని సమయంలో ఇదేందిరా... బాబూ అంటూ కుమిలిపోతున్నారు. పరిస్థితిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్లు పెంచి లబ్దిదారులకు అందించాలని ఏ రాజకీయ నాయకులు కూడా డిమాండ్ చేసిన దాఖలాలు కనిపించడంలేదు. 6 గ్యారెంటీ అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా వృద్ధులు, వింతువులు, ఒంటరిమహిళలు, వికలాంగులకు తక్షణమే ఇచ్చిన హామీని అమలు చేయాలని పలువురు లబ్దిదారులు కోరుతున్నారు.

# ఇల్లందు ఏరియాలో అత్యంత వైభవంగా ఫ్యామిలీ డే వేడుకలు

**- మూడేళ్ల తర్వాత నిర్వహిస్తుండడంతో కార్మికుల్లో ఉప్పొంగిన ఆనందం**
**- జిఎం జాన్ ఆనంద్ కు అభినందనల వెల్లువ**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-స్థానిక జెకె కాలనీ సిఇఆర్ క్లబ్ ఫ్యామిలీ డే వేడుకలు ఆనందోత్సవాల నడుమ వైభవపేతకంగా జరిగాయి. తొలుత ఈ వేడుకలను జీ యం జాన్ ఆనంద్ దంపతులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి ఫ్యామిలీ డే కేక్ ను కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు .ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, డీజీఎం పర్సనల్ జీవి మోహన్ రావుల సహకారంతో క్లబ్ నిర్వాహకులు ఫ్యామిలీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మూడేళ్ల క్రితం నిర్వహించిన ఈ వేడుకలను గత అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో క్లబ్ నిర్వాహకుల కోరిక మేరకు జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ సహకారం అందించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిఎం ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో ఎన్నడూ లేని విధంగా ఫ్యామిలీ డే వేడుకలను నిర్వహించుకుంటున్నామని, ఈ వేడుకల వల్ల ఉద్యోగుల పట్ల మరియు ఉద్యోగులు యాజమాన్యం మధ్య సత్సంబంధాలు మెరుగుపడతాయని, తద్వారా ఎటువంటి భిన్న అభిప్రాయాలు లేకుండా అందరూ ఒక తాటిపైకి వచ్చి సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని మించి ఉత్పత్తి సాధించవచ్చు అని తెలిపారు. అతిథిగా విచ్చేసిన గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్ మాట్లాడుతూకార్మిక కుటుంబాల ఆనందమే సింగరేణికి శ్రీరామరక్ష అని అన్నారు. ఇంతటి ఆనందాన్ని కార్మిక కుటుంబాలకు కలగజేసిన జిఎంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ప్రతి మూడు నెలలకు ఓసారి ఈ ఫ్యామిలీ డే వేడుకలను జరుపుకోవడానికి జీ యం అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు జే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మిక కుటుంబాలు ప్రతిరోజు యోగా చేసి ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్, ఎస్వో టు జీఎం మల్లారపు మల్లయ్య, వైసిఓఎ లేడీస్ క్లబ్ సెక్రటరీ మణి మల్లయ్య, డి.జి.ఎం. (పర్సనల్) జీ వి మోహన్ రావు, సిఈఆర్ క్లబ్ హొనరరీ సెక్రటరీ గోళ్ళ సుధాకర్, సి.ఈ.ఆర్ క్లబ్ మెంబర్స్ సుందర్, వెంకటేశ్వర్లు, ఇమ్తియాజ్, ఫరీద్, సి.ఈ.ఆర్ క్లబ్ సభ్యులు, కార్మిక కుటుంబాలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా చూడాలి

**-జడ్పీ చైర్మన్కంచర్ల చంద్రశేఖర్ రావు**



బూర్గంపాడు,సూర్య(మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు బూర్గంపహడ్ మండల పరిషత్ కార్యాలయంను సోమవారం ఆకస్మికంగా సందర్శించి సిబ్బందితో సమావేశమైయ్యారు. ఈ క్రమంలో కార్యాలయ నిర్వహణను, సమస్యలను ఎంపిడివో ను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో ఖాళీఅయిన అటెండర్ పోస్టులను వెంటనే నియామకాలు జరిపుతామని హామీ ఇచ్చారు. మేజర్ గ్రామపంచాయితీలలో ప్రజల రద్దీ ఎక్కువగా వున్న ప్రదేశాలలో సామూహిక మరుదొడ్ల నిర్మాణములకు ప్రభుత్వం నిధులు ఇవ్వనున్నది కాబట్టి వాటిని సద్వినియోగం చేసుకొవాలని, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో వుంచుకొని ప్రజల ఆరోగ్యం కాపాడటానికి తగు చర్యలు తీసుకోవాలని, ప్రతి ఉద్యోగి సేవాదృక్పదంతో పనిచేసి ప్రజల మనస్సులకు దగ్గర అవ్వాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలొ ఎంపీడీఓ కె. జమలారెడ్డి, ఎంపీఓ సునీల్ కుమార్, సూపరింటెండెంట్ రవీందర్, ఏపిఓ విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ రఘు, టైపిస్ట్ మాధవి, కార్యలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజి ఎస్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయంని పరామర్శించిన సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ నాయకులు

అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్) - పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి పాయం రాములమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ క్రమంలో మణుగూరు లోని వారి స్వగృహనికి మండలం సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ నాయకులు వెళ్లి పరామర్శించి స్వర్గీయ రాములమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కమటం వెంకటేశ్వరరావు, సిపిఐ అశ్వాపురం మండలం కార్యదర్శి, అనంతనేని సురేష్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు, రాయపూడి రాజేష్,సిపిఐ అశ్వాపురం మండలం కార్యవర్గ సభ్యులు, కమటం సురేష్, దంతాల జగదీష్, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, మేలపుర సురేందర్ రెడ్డి, ఈనపల్లి పవన్ సాయి, దండి నాగేష్, అక్కినపల్లి నాగేంద్రబాబు, ముదిశెట్టి నరసింహారావు, మల్లెం మోహన్, ఇరుగు శ్రీకాంత్, కనితం ఉపేందర్, ఎడెల్లి కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీపల్లెను ప్రగతివైపు ఉరకలు వెయిద్దాం

**-రహదార్లు, తాగునీటి సమస్యకు త్వరలో శాశ్వత పరిస్కారం చూపెడతా**
**-పేదల సాగులో ఉన్న పోడు భూములపై హక్కు కల్పించడమే లక్ష్యం**
**-సాగులో ఉన్న పోడు భూముల జోలికి ఫారెస్ట్ అధికారులు వెళితే సహించను.**
**-కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**
**-గ్రామాల నుంచి 50 కుటుంబాలు సీపీఐలో చేరిక.**





పాల్వంచరూరల్,సూర్య(మేజర్ న్యూస్) – ప్రతీపల్లెను ప్రగతివైపు ఉరకలు వెయిద్దాంని కొత్తగూడెం శాసనసభ్యులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఉలవనూర్ అడ్డ రోడ్డు లక్ష్మీదేవిపల్లి పంచాయతీ పరిధిలో వజ్జ వాసు, వజ్జా కృష్ణ, మహాకాళీ తిరుపతిరావు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి పార్టీకండివా కప్పి ప్రాధమిక సభ్యత్వాన్ని నాయకులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా రహదార్లు, తాగునీటి సమస్యకు త్వరలో శాశ్వత పరిస్కారం చేపడతామని అన్నారు. పేదల సాగులో ఉన్న పోడు భూములపై హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఫారెస్ట్ అధికారుల కవ్వింపు చర్యలు మానుకోవాలని సాగులో ఉన్న పోడు భూముల జోలికి వెళ్తే సహించబోనని హెచ్చరించారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిస్కారంకోసం కృషిచేస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిస్కారమే సిపిఐ ఏకైక అజెండా అని, పల్లెజనం కష్టాలు గుర్తించేది కమ్యూనిస్టు పార్టీనే అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, రెస్సు ఎల్లయ్య, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, ముత్యాల కిరణ్, వేములపల్లి శ్రీను, ఇట్టి వెంకట్రావు, వైఎస్ గిరి, ఎరుకుల వెంకటేశ్వర్లు, వేములపల్లి శేఖర్, మాజీ సర్పంచ్ భూక్యా విజయ్, జకరయ్య, ఎస్ కే పాషా, ఆవుల సతీష్, అమృత్తరావు, రంగారావు, వెంకటరమణ, బాబు, శ్రీను, పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి.



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను చెల్లించాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో సోమవారం గుండాల ఎంపీడీవో సత్యనారాయణకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి యాసారపు వెంకన్న మాట్లాడుతూ నిత్యం గ్రామాలలో పారిశుద్ధ పనులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు గత 6 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం నెలకు రూ 27వేలు ఇవ్వాలని, ఆదివారం సెలవు అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు బాల్య కిరణ్, కందగట్ల ప్రవీణ్, ఆదినారాయణ, చింత నరసన్న, బొమ్మెర లక్ష్మి, కొప్పుల రాణి, గుర్రం విజయ్ రాజు, చీమల సమ్మయ్య, ఈసం సుజాత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.

**– ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలి.**
**– జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి.**
**– ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి.**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ఆధ్వర్యంలో జిపి కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, జీతాలు పెంచాలని,పినపాక ఎంపీడీవో, ఎంపీవో లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పెరిగిన ధరల కనుగుణంగా గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు జీవో నెంబర్ 60 ప్రకారం పెంచాలని డిమాండ్ చేశారు .సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడం లేదని ఆరోపించారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ 15,600 బిల్ కలెక్టర్లు కరోబార్లకు రూ 19500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ 22వేల 750 వేతనంగా ఇవ్వాలని అన్నారు. పెరిగిన జనాభా కనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని ప్రతినెల 5వ తారీఖున వేతనం ఇవ్వాలని అన్నారు. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు .కరోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించి పంచాయతీ అసిస్టెంట్స్ గా నామకరణం చేయాలని. ప్రతి వర్కర్ కు రూ 5లక్షలు ఇన్సూరెన్స్ అమలు చేయాలి. అదేవిధంగా ప్రమాద బీమాకు పది లక్షలు, దహన సంస్కారాలకు రూ 30వేలు ఇవ్వాలని, ఏడాదికి మూడు జాతుల యూనిఫామ్ ,చెప్పులు, సభ్యులు నూనెలు ఇవ్వాలన్నారు. ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేస్తూ ఆదివారం పండుగ సెలవులు జాతీయ అంతర్జాతీయ సెలవు దినాలను అమలు చేయాలని కార్మికుల అక్రమ తొలగింపులు వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాదె వెంకట్రావు, పొన్నగంటి రామకృష్ణ, దొడ్డ చంటి, వల్లెపు సంపత్, పీరయ్య, బిజ్జా బాలరాజు, నాగరాజు, బూరా శ్రీను, తిరుపతయ్య, భద్రమ్మ, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతల్లో నిలుస్తున్న వర్షపు నీరు

**–ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు**
**–మరమ్మత్తులు చేయాలని అధికారులకు ప్రజల వినతి**



జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని గ్రామాల్లో రోడ్లన్నీ చిన్న వర్షానికి నీళ్లు నిలిచి జలమయం అవుతున్నాయి. దీంతో రోడ్లపై ప్రయాణం చేసే ఆటో ద్విచక్ర చేసేవారు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో ప్రధానంగా జూలూరుపాడు నుండి పాపకొల్లు వెళ్లే రహదారి కి అడుగడుగునా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. చిన్న వర్షం కురిసినా గుంతల్లో వర్షపు నీటితో నిండి నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాల సమీపంలో ముఖ్యంగా ఈ సమస్య తీవ్రంగా నెలకొంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. గుంతలు ఉండడం వల్ల వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు గుంతలను పూడ్చాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. అలాగే జూలూరుపాడు రావిచెట్టు బజార్ వర్షం పడితే మరీ అధ్వానంగా తయారవుతుంది. వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోతోంది. కొందరు తమ ఇళ్లలో వాడుకున్న నీటిని సైతం రోడ్డుపైకే వదిలివేస్తున్నారు. దీంతో రోడ్లపై దుర్గంధం వస్తుంది. స్థానిక పంచాయతీ అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



## భద్రాద్రి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులుగా రామకృష్ణ

**–సన్మానించిన డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ అధ్యక్షులుగా నియమితులైన సీనియర్ కార్మిక నాయకులు, ఐఎన్టియూసి నాయకులు సాదం రామకృష్ణను డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు సన్మానించి, అభినందించారు. ఇటీవల ఆయనను రాష్ట్ర లేబర్ సెల్ అధ్యక్షులు ఆర్ ప్రకాష్ గౌడ్ జిల్లా చైర్మన్ గా నియమించారు. సోమవారం పాల్వంచలో కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు రామకృష్ణను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, నాయకులు కాల్వ భాస్కర్, కాపర్తి వెంకటాచారి, గంగుల భువన సుందర్ రెడ్డి, బత్తుల వెంకటేశ్వరరావు, వాసుమల్ల సుందర్, అనిత, కందుకూరి రాము, గండు భరత్, ఎస్ కే చాంద్ పాషా, భూక్యా కిషన్, నందా నాయక్, బాలాజీ, కామచారి, తదితరులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం 25, జూన్ 2024

# సేవల ఫలితంగానే సిపిఐకి ప్రజాదరణ

**- ఉమ్మడి చాతకొండ, సీతారాంపురం జీపీలో సిపిఐకి తిరుగులేదు**
**- ప్రతి సమస్యకు పరిస్కారం చూపేవరకు విశ్రమించను**
**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**
**- కూనంనేని సమక్షంలో 150 కుటుంబాలు సిపిఐలో చేరిక**



లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- ప్రజా క్షేతరంలో ఉంటూ అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే సీపీకి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ గ్రామపంచాయతి చాటివారిగూడెం గ్రామంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన సభ జాగిరింది. సభ సందర్బంగా వుమ్మడి చాతకొండ గ్రామపంచాయతీకి చెందిన వంద కుటుంబాలు వర్స లక్ష్మయ్య, వర్స రమణ, వేర్పుల సరితా, కాల్వ క్రాంతి, జ్ఞానముత్యం నేతృత్వంలో కూనంనేని సమక్షంలో చేరాయి. వీరికి పార్టీ కందివాకప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడాతూ గడిచిన ఆరునెలల్లో నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిస్కారంకోసం శక్తివంచన లేకుండా కృషి చేశానని అన్నారు. ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, వైద్యం, రహదారుల సౌకర్యం వంటివి సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపేందుకు ప్రతుత్వంపై వత్తిడి తెస్తున్నాన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి సీతారాంపురం గ్రామపంచాయతీకి చెందిన 50 కుటుంబాలు సోమవారం కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్ నందు జరిగిన కార్యక్రమంలో వీరికి పార్టీ కందివాకప్పి పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని కూనంనేని అందించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ పార్టీలో చేరుతున్నవారు సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాల బాధ్యతలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కరంకోసం కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్యకర్తలు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బోడా రాములు,బానోత్ మోహన్, బానోత్ భద్రు, నూనావత్ రాంచందర్, ముత్తయ్య, మాలోత్ నర్సింహా, భూక్యా శ్రీను నేతృత్వంలో చేరికలు జరిగాయి. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు మామిడాల ధనలక్ష్మి నాయకులు లగడపాటి రమేష్, నిమ్మగడ్డ వేంకటేశ్వర్లు, ఈ రామారావు, గోపాల్ రావు, గాబ్రియేలు, నూనావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, సపావట్ రవి తదితరులు పాల్గొన్నారు.

## నామా వెంకటేశ్వరరావు ని పరామర్శించిన ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య



మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్)-గత కొన్ని నెలల క్రితం ఖమ్మంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తలకు గాయమై హైదరాబాదులో చికిత్స పొంది కోలుకుంటూ ఇటీవల మణుగూరు తమ స్వగృహానికి చేరుకున్న మాజీ సింగరేణి కార్మిక నాయకులు నామా వెంకటేశ్వరరావు ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య నామా స్వగృహంలో పరామర్శించారు. గత కొన్ని నెలలుగా హైదరాబాదులో ఉండి ఆయన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ సేవలందిస్తున్న ఆయన సతీమణిని అండగా నిలబడ్డ వారి కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. నామా వెంకటేశ్వర త్వరగా కోలుకోవాలని తిరిగి కార్మిక వర్గానికి సేవలందించే స్థాయికి ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ సభ్యులు వంగా వెంకట్, కృష్ణమూర్తి, మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్, రామనర్సయ్య, మేకల ఈశ్వర్ , శనిగరపు కుమార్ స్వామి, జానకి ప్రసాద్, సత్యనారాయణ, ఎండి ఇమాముద్దీన్, భీమ్ సేన్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ ను కలిసిన ఆర్యవైశ్య సంఘ నాయకులు.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు పట్టణంలోని పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ బత్తుల సత్యనారాయణను ఎస్సై సందీప్ లను ఇల్లందు ఆర్యవైశ్య సంఘ పెద్దలు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలదండతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు , అర్వపల్లి రాధాకృష్ణ , నరేంద్రు , మాజీ ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్ మాట్లాడుతు భవిష్యత్తులో పోలీస్ శాఖ వారు చేపట్టే ఏ ప్రజా సంక్షేమ సేవా కార్యక్రమాలైనా ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ల నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఇందుకు సిఐ సత్యనారాయణ స్పందించి అన్నిచోట్ల ఆర్యవైశ్యులు సమాజంలో మంచి సేవా కార్యక్రమాలు చేస్తారని ఇల్లందులో కూడా అదే విధంగా ముందుకు రావాలని ఆశిస్తూ నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పసుమర్తి వాసు, కటకం బాలకృష్ణ, గౌరిశెట్టి నగేష్, నాగరాజు, చందా చక్రధర్, గందె సురేష్, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు వేతనం పెంచాలి

**-పప్పు , నూనె , గుడ్లు ,పాలు సకాలంలో అందించాలి ,**
**-రిటైర్డ్ మెంట్ బెన్ఫిట్ రూ 10 లక్షలు ఇవ్వాలి**
**-ఎండలో భద్రాద్రి కలెక్టర్ట్ ముట్టడించిన అంగన్వాడీ లు**
**-కలెక్టర్ కు వినతి పత్రం అందించిన అంగన్వాడీ లు**





కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరెట్ వద్ద జరిగిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన అంగన్వాడీ లు ముట్టడి చేసి పెద్ద ఎత్తున ఎండలో నినాదాలు చేస్తూ నీరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ఐసిడిఎస్ లో 1975నుండి గౌరవ వేతనం పేరుతో అంగనవాడి కేంద్రాల నిర్వహణ చేస్తున్నారని, చాలీచాలని తక్కువ వేతనం పొందుతూ కుటుంబ పోషణ భారంగా జీవితాలను వెలదీస్తున్నారన్నారు. అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం రూ 26వేలు, హెల్పర్స్కు రూ 21వేలు ఇవ్వాలని గత అనేక ఏళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో 24 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా చేసిన సమ్మెలో భాగంగా అంగన్వాడి టీచర్లకు రూ 18వేలు, హెల్పర్లకు 15వేలు ఇస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఈనాటి ప్రభుత్వం కూడా అధికారంలో రావడంతో వేతనంపై విధముగా పెంచుతామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా రిటైర్మెంట్ అవుతున్న టీచర్లకు రూ 10 లక్షలు, హెల్పర్లకు రూ 5 లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం సమ్మె కాలంలో తెలియపరిచారు కానీ ప్రస్తుత ప్రభుత్వం టీచర్లకు రూ 1,లక్ష, హెల్పర్లకు రూ 50వేలు అని జీవో ఇచ్చారన్నారు. అట్టి జీవోను రద్దుపరిచి సమ్మె కాలంలో హామీలను అమలు పరచాలని డిమాండ్ చేసారు. అంగన్వాడీ కేంద్రాలకు బిల్డింగ్స్, త్రాగునీరు ,కరెంట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. డిమాండ్లు తక్షణమే పరిష్కరించకపోతే చేయకపోతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను మరింత వృద్ధుతాం చేస్తామని అయన తెలిపారు. ఈ ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ను యూనియన్ జిల్లా నాయకులు అందించారు. కలెక్టర్ స్పందిస్తూ 10 రోజుల్లో స్థానిక సమస్యలు పరిస్కరం చేస్తాం అని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య అంగనవాడి టీచర్స్ హెల్పర్స్ జిల్లాఅధ్యక్షులు గోనెమని ,జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ ,ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్, జిల్లా సమితి సభ్యులు అనుముల సాయి, పాయం రత్న కుమారి, ˘హప, సరోజ, కనకమ్మ, కృష్ణవేణి, బి మాదవి,సావిత్రి, రాజశ్వరి, చిన్నారి, జానికి, నర్సమ్మ, విజయ, ఇందిరా, సంధ్య, నారం సునీతా, వినోద, అరుణ, మడకం, పి వెంకట రమణ, పద్మ, రమాదేవి, భారతి, వసంత, నూర్జాన్, మమత, శ్రీ లత, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**- భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)**

చంద్రుగొండ, సూర్య(మేజర్న్యూస్) - కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేసి రాష్ట్రంలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 26న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సోమవారం చంద్రుగొండ మండలంలో కరపత్రాలను ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా నాయకులు కూరాకుల నరసింహారావు మాట్లాడుతూ గతంలో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్లుగా కుదించి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. మోటారు ఆటో హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కనీస వేతనాలు నెలకు రూ 27వేలు ఇవ్వాలన్నారు. స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కూరాకుల నరసింహారావు, వరికూటి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.



# వద్దిరాజు రవిచంద్రకు నామ శుభాకాంక్షలు

**-రాజ్యసభ లోపల బయట బాగా పోరాడారు...**
**-భవిష్యత్‌లో మరింత చైతన్యవంతమైన పాత్ర**
**-మాజీ లోక్ సభా పక్ష నేత, మాజీ ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఆకాంక్ష**



**ఖమ్మం, జూన్ 24 :సూర్య మేజర్ న్యూస్**

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్లమెంటరీపార్టీ డిప్యూటీ లీడర్ గా పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నియమించడం పట్ల పార్టీ మాజీ లోక్ సభా పక్ష నేత, మాజీ ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసి, ఆయన్ని అభినందించి, శుభా కాంక్షలు తెలియజేశారు. కేసీఆర్ ఆశీస్సులతో ఆయన ఇటీవలే రెండో సారి రాజ్య సభకు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం విదితమేనని, బీసీ వర్గానికి చెందిన రవిచంద్రను.. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేతగా నియమించడం అభిన్సంద నీయమని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర విభజన సమస్యలు, రాష్ట్రానికి రావా ల్సిన నిధులు, ప్రాజెక్టులు సాధనకు గతంలో లోక్ సభ నాయకత్వంతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించి, క్రియా శీలక పాత్ర పోషించారని నామ పేర్కొన్నారు. రాజ్యసభ సభ లో పల, బయట రాష్ట్ర సమస్య లపై విభిన్నమైన రీతిలో పోరా డిన నాయ కుడని, అందుకే తాను రెండోసారి కూడా ఆయన్ని రాజ్యసభ కు పంపిం చాలని కేసీఆర్ ను కోరడం జరిగిన సంగతిని గుర్తు చేశారు. భవిష్యత్ లో వద్దిరాజు రవి చంద్ర డిప్యూటీ లీడర్ గా మరిం త చైతన్యవంతమైన పాత్ర పోషిస్తారని నామ నాగేశ్వర రావు ఆకాంక్షించారు.

**రామచంద్రయ్య మృతికి నామ సంతాపం**

మణుగూరు ప్రాంతానికి చెందిన డోలు వాయిద్య జానపద కళాకారుడు , పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వేరొక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేసి, నివాళ్ళు ర్పించారు. జానపద కళల్లో ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు.వన దేవతల చరిత్రను ప్రజలకు వివరించడంలో ఆయన దిట్ట అని పేర్కొన్నారు. అంతరించిపోతున్న జానపద కళలను ఆయన కాపాడారని అన్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు..వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని నామ నాగేశ్వరరావు కోరారు.

# విశ్వ సమాజం ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం, జూన్ 24 :సూర్య మేజర్ న్యూస్**

ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ జ్యోతిరావు పూలే ప్రాంగణంలో విశ్వ సమాజం ఆవిర్భావ సభ పోస్టర్ లను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నెల 30న ఆదివారం ఉదయం 11 గంటలకు వరంగల్ హనుమకొండ పద్మాక్షి టెంపుల్ రోడ్ జయకృష్ణ హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్ విశ్వ సమాజం ఆవిర్భావ సభ ను నిర్వహిస్తున్నామని అన్నారు . కావున అత్యధిక సంఖ్యలో పాల్గొన జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు దురుసోజు రమేష్ (టి.వి.వి) , సీనియర్ జర్నలిస్టు చిర్ర రవి , టిపిజెఏసీ జిల్లా కన్వీనర్ డి విజయ్ , జి నరేంద్ర , తెలంగాణ బంజర్ల ఎంప్లాయిస్ ఫెడరేషన్ నుంచి బి శోభన్ నాయక్ , ఉపాధ్యాయులు కే నాగేశ్వరావు , భారత యాదవ్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు అల్లిక సంతోష్ యాదవ్ , ప్రజా గాయకుడు పాగి వెంకన్న , బి.రాంబాబు , ఎం.శ్రీనివాసరావు , తెలంగాణ వికాస్ సమితి నుంచి ములక సురేష్ , దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థులతో తప్పనిసరిగా పాఠాలు చదివించాలి

**-జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కే.రవి కుమార్**

**ఏన్కూరు,సూర్య మేజర్ న్యూస్ ):**



పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ రోజు తమ పిరియడ్ లో విద్యార్థులతో కనీసం పది.నిమి షాలు అయినా పాఠ్యాంశాలను చదివించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధి కారి కె రవికుమార్ ఉపాధ్యాయులకు సూచించారు.మండల కేంద్రమైన ఏనుకూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు.పదవ తరగతి సిల బస్..ప్రత్యేక తరగతుల నిర్వహణ..విద్యార్థుల హాజరు శాతం..ఉపాధ్యాయుల హా జరు..విద్యార్థుల పుస్తక పఠనంతో ఫలితాలు..అభ్యాసన దీపికల తర్ఫీదు తదితర అంశాలను ఆయన పరిశీలించారు.విద్యార్థులు మరింత ఎక్కువగా మార్కులు సా ధించేలా సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధన పద్ధతుల వివరా లను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.పదవ తరగతి విద్యార్థుల శాతా న్ని పరిశీలించారు. ప్రతిరోజు విద్యార్థులకు గైర్హాజర్ కాకుండా ఎలాంటి ప్రత్యేక కార్య చరణ రూపొందించుకున్నారని ఉపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు.పదవ త రగతి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచే విధంగా విద్యార్థులకు విద్య బోధన చే యాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. చదువులో వెనకబడిన విద్యార్థు లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు.వంద శాత ము ఉత్తీర్ణత సాధనకు బాధ్యతగా పనిచేయాలన్నారు.విద్యార్థిని విద్యార్థులు అంద రూ ప్రతిరోజు పాఠశాలకు హాజరుకావాలని..ఇంకా పాఠశాలకు రాని విద్యార్థులుకూ డా వెంటనే పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని ఆయన కోరారు.ఈ నెల చివరలో బేస్ లైన్ టెస్ట్ నిర్వహించి వారి స్థాయి అనుగుణంగా బోధన నిర్వహించాలని అన్నా రు.సమయం ఉన్నప్పుడల్లా పాఠశాలలను తనిఖీలు నిర్వహిస్తున్నామని..ఉపాధ్యా యులు సమయ పాలన వేళలు పాటించకపోతే తగు చర్యలు తీసుకోవాలని మండ ల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు.మాతోపాటు విద్యా కమిటీ సభ్యులు..గ్రామస్తులు తరచుగా పాఠశాలలను సందర్శిస్తూ సమయపాలన -బోధన తీరును పరిశీలించాలి అని..అప్పుడే పిల్లలకు చదువు పరంగా న్యాయం జ రుగుతుందన్నారు.అనంతరం పాఠశాల గదులలో చదువుకుంటున్న విద్యార్థులతో ఆయన స్వయంగా మాటా డారు.ప్రతిరోజు పాఠశాలకు రావడం వలన మీరు మంచి ఫలితాలు సాధిస్తారని..భవిష్యత్తులో మీరు అనుకున్న లక్ష్యాన్ని సులువుగా చేరుకుంటారని విద్యార్థులకు ఆయన మార్గ నిర్దేశం చేయడం జరిగింది.అనంతరం విద్యార్థి ని-విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా నోట్ పుస్తకాలను అందజేశారు.ఈ కార్య క్రమంలో ప్రధానో పాధ్యాయుడు కూరాకుల సైదయ్య,ఉపాధ్యాయులు..రాఘవరావు, నరసింహా రావు,చంద్ర ప్రకాష్,భీమ్ సింగ్,శంకర్ రావు,పుల్లయ్య,హత్తి రామ్,శ్రీధ ర్,రాధా,విజయలక్ష్మి,వర్జీనియా,సి అర్ పి లచ్చిరాం నాయక్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికునికి తోటి కార్మికుల ఆర్థిక సహాయం

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



గోవింద్రాల గ్రామ పంచాయతి కార్మికుడు బాణోత్ చందర్ గారు అనారో గ్యంతో మృతి చెందగా ఈరోజు వారి దశదిన కార్యక్ర మంలో కామేపల్లి మండల కార్మికులందరూ కలిసి తమ వంతు సహాయంగా 5000/-రూపాయలు వారి కుటుంబానికి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో శేషయ్య, మల్లికార్జున్, వెంకటేష్,వంశీ,బద్య, శంకర్, సురేష్,కుమార్ , గుటీయ,తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఎన్నికల్లో చిత్తైనా బీజేపీ మతోన్మాద ఎత్తు

**-హామీల అమలుకు ఒత్తిడి చేస్తాం..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లిజూన్24)పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి వేసిన మతోన్మాద ఎత్తు అయిందని సిపిఎం సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి అన్నారు సోమవారం కారేపల్లిలోని శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్ లో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులకు సిపిఎం మండలం కార్యదర్శి కే నరేంద్ర ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన శిక్షణ తరగతులలో పిట్టల రవి మాట్లాడుతూ..ఉత్తరాది రాష్ట్రాల్లో బిజెపి అభివృద్ధిని పక్కనపెట్టి మతోన్మాద అరాచకాలతో రాజకీయపబ్బంకు చేసిన ప్రయత్నం బెడిసి కొట్టిందన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల పొత్తులు, ఓట్ల బదలాయింపులతో గట్టెక్కిం దన్నారు. రాజకీయ చైతన్యం ద్వారానే బూర్జువా పార్టీల ఎత్తులు,జిత్తులను అర్థం చేసుకోగల్గు తారన్నారు.రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కొర్రీలు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు రైతు రుణమాఫీ రైతు భరోసా లను ప్రతి రైతుకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వజ్జా రామారావు,తలారి దేవప్రకాష్,బానోతు బన్సీలాల్ రేగళ్ల మంగయ్య, కరపటి సీతారా ములు,అజ్మీర్ శోభన్,కొండాబోయిన ఉమావతి, ఎరిపోతు భద్రయ్య పాల్గొన్నారు.

# నేటి నుండి సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**

మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనం నందు సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 25, 26 తేదీలలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పేర్కొన్నారు. 25వ తారీకు ఉదయం వర్తమాన రాజకీయ పరిస్థితులు అనే అంశాన్ని కామ్రేడ్ ఎం సుబ్బారావు బోధిస్తారని మధ్యాహ్నం ఆర్థిక విధానాలు అనే అంశాన్ని జిల్లా నాయకులు బండారు రమేష్ బోధిస్తారని తెలిపారు. 26వ తేదీ మతం - మతోన్మాదం అనే అంశాన్ని జిల్లా నాయకులు బోడ పట్ల రవీందర్ మధ్యాహ్నం పార్టీ నిర్మాణం - కర్తవ్యాలు అనే అంశాన్ని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య బోధిస్తారని తెలిపారు. మండల మండల కమిటీ సభ్యులు,శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు, సకాలంలో హాజరు కావలసినదిగా కోరారు.

# కొణిజర్ల కు లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ శివప్రసాద్ రాక

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

మండల కేంద్రమైన కొనిజర్లలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకుఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం జిల్లా గవర్నర్ సిహెచ్ వి శివప్రసాద్ కొనిజర్లకు రానున్నట్లు ఖమ్మం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ తల్లపరెడ్డి కృష్ణారెడ్డి సోమవారం తెలిపారు.స్థానిక కొణిజర్లలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఖమ్మం లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ముఖ్యఅతిథిగా జిల్లా లైన్స్ క్లబ్ గవర్నర్ సిహెచ్ వి శివప్రసాద్ హాజరవుతున్నారని మండలంలోని ప్రజా ప్రతినిధులు అధికారులు మేధావులు సమాజం అభివృద్ధి కోరుకునే ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేద విద్యార్థులకు నిరుపేద కుటుంబాలకు హితంతువులకుసమాజంలోని వెనుకబడి నటు వంటి బీద వర్గాలకు తమ వంతు బాధ్యతగా సమాజ హితం కోరుకునే వారిగా సాధ్యమైనంతమేర వారి యొక్క అభివృద్ధిని కోరుకుంటూ వారికి సహాయ సహకారాలు ఆర్థికంగా వస్తురూపమైన నిత్యవసరాల రూపాయి నా వారిని ఆదుకోవడం జరుగుతుందని వారు తెలియజేశారు.ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో లైన్స్ క్లబ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను ప్రారంభించేందుకు గవర్నర్ తో పాటు లైన్స్ క్లబ్ ముఖ్య ప్రతినిధులు పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు హాజరవుతారని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కృష్ణారెడ్డి కోరారు. కొనిజర్ల మండలానికి ప్రజలందరూ ఉపయోగపడే విధంగా నేడు సేవా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అదేవిధంగా అంగన్వాడీ సెంటర్లకు పలు వస్తువులను అందించే విధంగా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ప్రతి ఒక్కరూ ఈ సమావేశాన్ని హాజరై లైన్స్ క్లబ్ ఆఫ్ కమ్మువారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను మరింత చేసే విధంగా చేయూతనందించి ముందుకు నడిపించే దిశగా ప్రతి ఒక్కరు హాజరు కావాలని ఆయన కోరారు.


ఖమ్మం లైన్స్ క్లబ్ గవర్నర్ సిహెచ్వి శివప్రసాద్


ఖమ్మం లైన్స్ క్లబ్ అధ్యక్షులు తల్లపరెడ్డి శ్రీనివాసరెడ్డి

# బిజెపికి వ్యతిరేకంగా పని చేస్తే బిఆర్ఎస్‌తో కలిసి ఉద్యమిస్తాం

## -ఎన్నికల ఫలితాలను బట్టి దేశంలో మోడీ గ్రాఫ్ తగ్గుతుంది
## -కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఉద్యమాలు తప్పవు
## -సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం








నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఉద్యమాలు తప్పవని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హెచ్చరించారు.మండలంలోని బోదులబండ గ్రామంలో సోమవారం రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలు ఎదుర్కుంటున్న అనేక సమస్యల పై అధ్యయనం చేస్తూ,ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు.దేశ వ్యాప్తంగా గత పార్లమెంట్ ఎన్నికలలో వచ్చిన ఫలితాలు కేంద్రంలో మోడీ గ్రాప్ పడిపోతుందని అనటానికి సంకేతాలు కనిపిస్తుందని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరాధి రాష్ట్రాలలో ఘోరంగా ఓటమి చెందిందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో పొత్తుల వలన కొది మేర లాభం జరిగిందని అన్నారు. పాలనపరమైన ఏకపక్ష నిర్ణయాలకు కళ్ళు వేసినట్లు అయిందని అన్నారు. దేశంలో వామపక్షాల బలం సీట్ల సంఖ్య కూడా కొద్ది మేర పెరిగిందని అన్నారు. గత పార్లమెంటు ఫలితాలపై ఈనెల 28 29 తేదీలలో కేంద్ర కమిటీ సమావేశంలో తెలిపారు. ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీతో ఎలా వ్యవహరించాలని విషయంపై కూడా చర్చిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కచ్చితంగా అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. హామీల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజలందరిని సమీకరించి పోరాటాలకు సిద్ధం చేస్తామని అన్నారు.రాష్ట్రంలో బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ ఉద్యమించిన ఆ పార్టీతో కలిసి పనిచేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు. ప్రస్తుతం అవకాశ స్వార్థపూరిత పార్లమెంటరీ రాజకీయ వ్యవస్థలో కమ్యూనిస్టు కార్యకర్తగా పనిచేస్తున్నందుకు మనమంతా గర్వపడాలని అన్నారు. ప్రజా సమస్యలపై మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్థానిక పరిస్థితులను బట్టి ఎత్తుగడలను రూపొందించి అధిక స్థానాలు గెలుచుకునేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు బొంతు రాంబాబు,షేక్ బసిరుద్దీన్, ఏటుకూరి రామారావు, మండల కార్యదర్శి కె.వి.రెడ్డి,దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ,కట్టెకోల వెంకన్న,రచ్చ నరసింహారావు,పగిడి కత్తుల నాగేశ్వరరావు,బెల్లం లక్ష్మి,ఎడ్ల తిరుపతిరావు ,చింతలపాటి భాస్కర రావు,దండా సత్యనారాయణ,సిరికొండ వెంకటరామమ్మ,భూక్య జ్యోతి,మారుతి కొండలరావు,ఇంటూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి సావిత్రి భూ రిజిస్ట్రేషన్‌ను ఖండిస్తున్నాం

## -టీఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

తుమ్మల పల్లి సావిత్రమ్మ భూమి రిజిస్ట్రేషన్‌ను ఖండిస్తున్నామని టిఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ పేర్కొన్నారుఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొనిజర్ల మండలం , గోపారం గ్రామానికి చెందిన గుర్రం రామకృష్ణ తల్లి గుర్రం చంద్రమ్మ (భర్త) గుర్రం సత్యం. మొత్తం భూమి 3.20 (మూడు ఎకరాల 20 కుంటలు). సర్వే నెంబర్ 60/2. దీనిలో (1) ఎకరము 20 కుంటలు చిన్న కుమారుని పేరు వెంకటేశ్వర్లు పై రిజిస్టర్ అయ్యిందని, మిగిలిన రెండు ఎకరాల భూమిని , గుర్రం రామకృష్ణ తల్లి గుర్రం చంద్రమ్మ మతిస్థిమితం లేకుండా ఉన్నప్పుడు ఆ రెండు ఎకరాల భూమిని కుమారుల సంతకం లేకుండా తన చెల్లెలు తుమ్మలపల్లి సావిత్రి ఫోర్జరీ సంతకం చేసి రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారని ఆరోపించారు.సోదరుల సంతకాలు లేకుండా తన సోదరి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు . తుమ్మలపల్లి సావిత్రి తన కొడుకు నరేష్ కలిసి గుర్రం రామకృష్ణ మతిస్థిమితం లేని తల్లిని ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు తీసుకొని వెళ్లి సోదరుల సంతకం లేకుండా అక్రమ మార్గంలో భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం సరికాదని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు . గుర్రం సత్యం తన నలుగురు కుమారులు పేర్లు మాత్రమే చెప్పారు గానీ ఎక్కడా తుమ్మలపల్లి సావిత్రి పేరు చెప్పలేదన్నారు. ఎప్పుడో పెండ్లయి అత్తగారింటికి వెళ్లిపోయిన తుమ్మల సావిత్రి మతిస్థిమితం లేని తల్లిని దొంగతనంగా తీసుకొని పోయి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు .ఈ కార్యక్రమంలో గుర్రం రామకృష్ణ పెద్ద అల్లుడు దొడ్డపనేని నాగేశ్వరరావు , పెద్ద కుమార్తె వెంకటరమణ , చిన్న కుమార్తె రాయల సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ










బోనకల్, సూర్య (మేజర్ న్యూస్) : ఆదివారం వెలువడిన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాల్లో బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఎంపీసీ విభాగంలో లిఖిత 449 మార్కులు, బిపిసీ విభాగంలో పంతంగి అభిరామ్ 413, హెచ్ఈసీ విభాగంలో నందిని 421 మార్కులు సాధించి మొదటి స్థానాల్లో నిలిచారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు 416, 413, 411,410 408, 402 అగ్ర శ్రేణి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నళిని శ్రీ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. తమ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 85 శాతం, ప్రథమ సంవత్సరంలో 85శాతం ఉత్తీర్ణతను సాధించిందని ఆమె తెలిపారు. 2024బి2025 విద్యాసంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరానికి ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు.

# మెట్టు, మెట్టూ ఎక్కుతూ జిల్లాలో బి.జే.పి బలాన్ని పెంచుతాం

**- ఎన్నడూ లేని విధంగా ప్రజలు బిజెపిని ఆదరించారు**
**- ప్రజల కష్ట సుఖాలలో తోడుంటాం**
**- ఉమ్మడి జిల్లాలో పరిశ్రమల స్థాపన కోసం ప్రయత్నిస్తాం**
**- పామాయిల్ బోర్డ్ ఏర్పాటుకు పామాయిల్ అసోషియోషన్ తో కలిసి వ్యవసాయ శాఖ మంత్రిని కలుస్తాం**
**- 100 కోట్ల అభివృద్ధిపై స్థానిక ఎం.ఎల్.ఏ శ్వేతపత్రం విడుధల చెయ్యాలి**
**-బిజెపి నాయకుడు తాంద్ర వినోద్ రావు**
**-బి.ఆర్.ఎస్ తీరు వల్లనే సింగరేణి పై గందరగోళం**
**- నేడు ఉప ముఖ్యమంత్రి భట్టి చేసిన పని, నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదు, -జిల్లా అధ్యక్షుడు గల్లా**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

రానున్న రోజులలో మెట్టు,మెట్టూ ఎక్కుతూ,ఎక్కిస్తూ జిల్లాలో బి.జే.పి పార్టీని బలోపేతం చేస్తామని బి.జే.పి రాష్ట్ర నాయకుడు తాంద్ర వినోద రావు అన్నారు. సోమవారం స్థానిక భాజపా కార్యాలయంలో మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీను అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకుడు తాంద్ర వినోద్ రావు, జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ లు హాజరైనారు ఈ సందర్భంగా తాంద్ర మాట్లాడుతూ గతంలో లేని విధంగా ప్రజలు బిజెపిని జిల్లాలో ఆదరించారని, మతతత్వ పార్టీ అని విమర్శించిన నాయకులకు ముచ్చమటలు పట్టించేలా ప్రజలు కుల, మతాలకతీతంగా ఓట్లు వేశారన్నారు.1.20 లక్షల ఓట్లు వేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తూ, రానున్న మునిసిపాలిటీ, పంచాయతీ, కోపరేటివ్ ఎన్నికలలో మారుమూల పల్లెలకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి విజయ బావుటా ఎగరవేస్తామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పరిశ్రమలు, ఎయిర్ పోర్ట్ నిర్మాణ విషయంలో మహబూబాబాద్,ఖమ్మం,కొత్తగూడెం నాయకులు సీతరామ్ నాయక్,తదితర స్థానిక నాయకత్వంతో కలిసి ,రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో త్వరితగతిన నిర్మాణాలు జరిగేలా కేంద్రంతో మాట్లాడుతామన్నారు. అదేవిధంగా తాము ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పామ్ ఆయిల్ బోర్డు ఏర్పాటుకు సంబంధించి పామాయిల్ అసోసియేషన్ తో చర్చలు జరిపామని, త్వరలోనే వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి మాట్లాడుతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సేంద్రీయ వ్యవసాయాన్ని ఎక్కువ ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బయో యూనిట్స్ ప్రారంభించాలన్నారు. ఇందుకు కేంద్ర సహకారాన్ని కోరుతామన్నారు. స్థానికంగా సింగరేణి సమస్య లు ఎక్కువగా ఉన్నాయని, అదే క్రమంలో సమస్యలు పరిష్కరించడానికి అవకాశాలు పుష్కలంగానే ఉన్నాయన్నారు. సింగరేణి సమస్యల పరిష్కారం దిశగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని సత్తుపల్లి కి తీసుకువస్తామన్నారు. సమస్యల పరిష్కారంలో భాగంగా సింగరేణి సి.ఎం.డిని త్వరలోనే కలవబోతున్నామని తెలిపారు. తాము గెలిచిన 7 నెలలలో ఇండ్ల నిర్మాణం చేపడతామని చెప్పిన ఎమ్మెల్యే ఎందుకు ఆ విధంగా ముందుకు సాగటం లేదని ప్రశ్నించారు. సీతారామ భూమి నిర్వాసితులకు ఇచ్చిన హామీ ఏమైందన్నారు. మూడు నెలల్లో 100 కోట్లు అభివృద్ధి పనులు అన్న నాయకులు,ఆ నిధులు ఎక్కడి నుండి వచ్చాయో శ్వేత పత్రం విడుధల చేయాలని కోరారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ప్రజల మధ్యనే ఉంటూ నిరంతరం ప్రజల కోసం పోరాడుతామని, రానున్న రోజులలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రజలకు మధ్యకు వెళ్లి వారి కష్టసుఖాలలో తోడుంటామన్నారు. గత ఎన్నికలలో తమకు సహకరించిన మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ,మీడియా పాత్ర మరువలేనిదన్నారు. జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ బిజెపి కి పెద్ద ఎత్తున ప్రజలు సహకరించి పెద్ద బాధ్యతలు అప్పగించారని, కాంగ్రెస్, టిఆర్ఎస్ లు ఓటర్లను ఎన్ని విధాలుగా ప్రలోభాలకు గురిచేసిన లొంగకుండా బిజెపికి అండగా నిలిచారని వారందరికీ శిరస్సు వంచి



నమస్కరిస్తున్నానన్నారు. సింగరేణి విషయంలో కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, సింగరేణిలో కేంద్రం వాటా 49 శాతం ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం ఉందని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కోర్టు ఉత్తర్వులను సైతం లెక్కచేయకుండా ద్వంద వైఖరి అవలంబించడంతోనే నేడు సింగరేణికి ఈ పరిస్థితి వచ్చిందన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఓ ప్రతినిధుల బృందాన్ని ఏర్పాటు చేసి అప్పటి బొగ్గు గనుల శాఖ మంత్రిని కలిసినట్లయితే ఇంత నష్టం జరిగేది కాదని, నాడు టిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనిని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేసి, కేంద్రమంత్రిని కలవడం శుభపరిణామన్నారు. పరస్పర సహకారంతో సింగరేణి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో, ఎగ్జిట్ లపై కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తాము గతంలోనే కేంద్ర మంత్రి బి ఎల్ వర్మను తీసుకొని వచ్చి ఎగ్జిట్ లు విషయం చర్చించామని, ఆ సమయంలో మాపై ఎన్నికల కోడ్ నేపం పెట్టి అప్పటి నాయకులు కేసులు పెట్టించారన్నారు. మీరు చేసిన పనులు గొప్పగా చెప్పుకుంటే తప్పులేదని,పక్కవారి పనులు కూడా మావేనని చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్యాం రాథోడ్,చావా కిరణ్,విజయ్,జొన్నలగడ్డ నరేష్,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్ట ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, మాదిరాజు శ్రీనివాస్, విజయ్, కార్తీక్, తెనాలి అశోక్, నాగరాజు, నరసింహా రావు, నరసింహా మూర్తి, శుభాని, మెరుగు శేషగిరి రావు, శివ యాదవ్, నరేష్, రహమతుల్ల, లక్ష్మీనారాయణ, నాగరాజు, ప్రభాకర్ రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం సరే..! ప్రభుత్వ బడి వైపు ఎందుకు చిన్నచూపు..!

-ఈ వైఫల్యం ఎవరిదీ?
-తల్లిదండ్రులదా? ప్రభుత్వాన్నిదా? ఉపాధ్యాయులదా?
-కార్పొరేట్ విద్యను హొదాగా భావిస్తున్నారా?
-ఇలాగే సాగితే సామాన్యులకు ప్రభుత్వ విద్య ప్రశ్నార్ధకమే..!
-ప్రభుత్వ పాఠశాలలోనూ ఇంగ్లీష్ మీడియం బోధన
-ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో తగ్గుతున్న చేరికలు

**బోనకల్, సూర్య మేజర్ న్యూస్ ):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలందరికీ ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది. ఉచిత బస్సు సౌకర్యం అనగానే మహిళలందరూ ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణం చేస్తున్నారు. కానీ ప్రభుత్వ పాఠశాలలలో కూడా ప్రభుత్వం ఉచితంగానే అన్ని సౌకర్యాలతో విద్య అందిస్తుంది. కానీ ప్రభుత్వ పాఠశాలలకు మాత్రం తల్లిదండ్రులు తమ పిల్లలను పంపించడం లేదు. ఇందులో వైఫల్యం తల్లిదండ్రులదా? ప్రభుత్వానిదా? ఉపాధ్యాయులదా? అనేది ప్రతి ఒక్కరం చర్చించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉచిత బస్సు సౌకర్యాన్ని 100కు 100 శాతం వినియోగించుకుంటున్న మహిళలు, ఉచిత విద్యను ఎందుకు వినియోగించుకోవడం లేదనేది సమాధానం లేని బేతాళ ప్రశ్నగా మిగిలిపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో నియమితులైన ఉపాధ్యాయులందరూ శిక్షణ పూర్తి చేసుకొని పూర్తి సామర్థ్యంతో విద్యా బోధన చేస్తున్నారు. ఏ స్థాయి విద్యార్థికి ఏవిధంగా విద్యాబోధన చేయాలనేది శిక్షణ పూర్తి చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వెన్నతో పెట్టిన విద్య. అదేవిధంగా ప్రభుత్వం కూడా ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను దాదాపు కల్పించుకుంటూ వస్తుంది. ప్రభుత్వ విద్యకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుంది. విద్యార్థులకు అవసరమైన యూనిఫాం, పాఠ్యపుస్తకాలను, మధ్యాహ్న భోజన పథకాలను అమలు చేస్తుంది. అయినా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించకుండా ప్రైవేటు పాఠశాలలకే ఎందుకు పంపిస్తున్నారు. ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను ప్రభుత్వం అందిస్తుండగా లక్షలాది రూపాయలు ప్రైవేటు పాఠశాలలకు దార పోసి 'బట్టీ' చదువులు చదివిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదవటమే ఒక హొదాగా తల్లిదండ్రులు భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివితే చిన్నచూపుగా ఎందుకు భావిస్తున్నారో అర్థం కాని ప్రశ్నగా మారిపోయింది. ప్రైవేటు పాఠశాలలో విద్యా బోధన చేసే చాలామంది ఉపాధ్యాయులకు బోధన అర్హత లేకపోయినా తల్లిదండ్రులు మాత్రం తమ పిల్లలను ఆ పాఠశాలలకే పంపిస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో కనీస అర్హతలు లేని ఉపాధ్యాయులను నియమించి తక్కువ జీతాలతో ప్రైవేట్ పాఠశాలలో కాలం గడుపుతున్నాయి. ప్రజల కోసం పాలకులు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయి. ఈ పథకాల అన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు. కానీ ప్రభుత్వ విద్యా విషయానికి వస్తే మాత్రం ఆసక్తి చూపటం లేదు.ఉదయం తల్లిదండ్రులు తమ పిల్లలను నున్నగా తలదువ్వి, అలంకరణ చేసి ప్రైవేటు పాఠశాల బస్సులో పంపించి, మరల అదే బస్సులో సాయంత్రం తల చెరగకుండా ఇంటికి వస్తే బాగా చదివినట్లేనని భావిస్తున్నారా? ప్రైవేటు పాఠశాలల్లో వివిధ రకాల ఫీజులతో మోత మోగిస్తున్న అర్హత లేని చదువుల కోసం తల్లిదండ్రులు ఎందుకు ఆరాటపడుతున్నారు. అది ఒక హొదాగా భావిస్తున్నారా లేక ప్రభుత్వ పాఠశాలల అంటే చిన్న చూపా? అనేది తల్లిదండ్రులే సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని పెద్ద ఎత్తున ప్రభుత్వం ప్రచారం నిర్వహిస్తుంది. కానీ ఆ ప్రచారానికి తల్లిదండ్రుల నుంచి స్పందన కరువై బడిబాటకు వెళ్లిన ఉపాధ్యాయులకు భంగపాటే ఎదురవుతుంది. గతంలో కేవలం తెలుగు మీడియం మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో బోధిస్తున్నారని అందువలనే తాము ఇంగ్లీష్ చదువుల కోసం ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నామని తల్లిదండ్రులు సమాధానం చెప్పేవారు. కానీ గత కొన్ని ఏళ్లుగా తల్లిదండ్రుల ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్ మీడియం ను ప్రవేశపెట్టింది. అర్హత కలిగిన ఉపాధ్యాయులే ఇంగ్లీష్ మీడియం బోధన చేస్తున్నారు. అయినా తల్లిదండ్రులు మాత్రం ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన జరుగుతున్న ప్రైవేటు పాఠశాలల వైపు తల్లిదండ్రులు ఎందుకు





పరుగులు పెడుతున్నారు. ఉచిత ఆర్టీసీ బస్సును, సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటున్న ప్రజలు ఉచిత విద్యను ఎందుకు పూర్తిగా వినియోగించుకోవడం లేదో ప్రభుత్వం, మేధావులు, విద్యావ ంతులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున చర్చ పెట్టి పరిష్కారం మార్గం చూపా ల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ విద్యను కాపాడవలసిన అవసరం ఉంది.

**ఇలాగే కొనసాగితే ప్రభుత్వ బడుల భవితవ్యం ప్రశ్నార్ధకమేనా?**

కార్పొరేట్ పాఠశాలల్లో చదవడం హొదాగా భావించి చేరికలు ఇలాగే కొనసాగితే మున్ముందు ప్రభుత్వ బడుల భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారనున్నది. ఇన్నాళ్లు సామాన్యుడికి చేరువైన చదువు దూరమై జీవితాలు భారంగా మారే అవకాశం ఉంది. పాఠశాలలో కొన్నాళ్ల క్రితం మూడు అంకెలలో ఉండే చేరికలు ప్రస్తుతం మూడు అంకెల సంఖ్య దాటడం లేదు. అనేక ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య రెండింతల సంఖ్య కే పరిమితమైంది. ప్రభుత్వ పాఠశాలల మనుగడకు ప్రస్తుత ప్రభుత్వాలు సుదీర్ఘమైన ఆలోచనలు ప్రణాళికలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఆరవ తరగతి నుంచి ఐఐటి ఫౌండేషన్ లంటూ, నమ్మశక్యం కాని మాటలు చెబుతూ లక్షల ఫీజులు దండుకుంటున్నారు. అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారనే విషయాన్ని మరిచిన తల్లిదండ్రులు ఆ ముళ్ళ దారిని పూలదారిగా భావిస్తూ ప్రభుత్వ పాఠశాలల చదువులను నిర్లక్ష్యం చేస్తున్నారు.

# చుక్కాని లేని నావలాంటి విద్యావ్యవస్థ



**- మండల అధికారి లేకపోవడంతో ఇష్టారాజ్యంగా స్కూల్ల మూసివేత**
**- మండలానికి ఎంఈఓ నియమించాలని డిమాండ్ చేస్తున్న రాజకీయ ప్రజాసంఘాలు**

కరకగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)- మండలంలో విద్యావ్యవస్థ చుక్కని లేని నావల ఉండి మండల విద్యాశాఖ అధికారి లేకపోవడంతో ఇష్టారాజ్యంగా స్కూల్లు మూసివేతకు గురవుతూ విద్యావ్యవస్థ నిర్వీర్యానికి గురవుతుంది. మండలంలో 38 ప్రాథమిక పాఠశాలలు 3 జిల్లా పరిషత్ స్కూల్స్ 1 ఆశ్రమ పాఠశాల 1 కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయి వీటన్నిటిని సమన్వయం చేసుకుంటూ ఉపాధ్యాయులు రెగ్యులర్గా పాఠశాలకు వెళ్తున్నారా లేదా గాడి తప్పిన ఉపాధ్యాయులను గాడిలో పెట్టి విద్యా వ్యవస్థను సక్రమంగా నడిపించే మండల విద్యాశాఖ అధికారి పూర్తిస్థాయిలో లేకపోవడం



ఏజెన్సీలో విద్యా వ్యవస్థను మరుగున పడేసేలా ఉంది. మండల కేంద్రానికి దూరంగా ఉన్న గ్రామాల్లో మధ్యాహ్నం రెండు మూడు గంటలకే స్కూలు మూతపడుతున్న పట్టించుకునే నాధుడు లేదని ఆయా పాఠశాలల పరిధిలోని గ్రామస్తులు వాపోతున్నారు. ఇక వలస ఆదివాసి గ్రామాల అంగారుగూడెం, నీలాద్రి పేట మినహా ఎక్కడ పాఠశాలలు లేవు. వాటికి కూడా పూర్తిస్థాయిలో పక్కా భవనాలు నిర్మించాలని అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సమస్యలను లేవనెత్తుతున్న పట్టించుకునే ఊసే లేదు. అవి కూడా అటవీశాఖ గ్రామాలు కావడంతో పక్కా భవనాల నిర్మాణాలకు అటవీశాఖ చట్టాలు అడ్డువస్తాయని అంటున్న అధికారులు ఆ గిరిజనులకు మౌలికవసతులు ఎందుకు కల్పిస్తున్నారనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ప్రభుత్వం ఐటిడిఏ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఆయా గ్రామాలలో పక్కా భవనాల నిర్మించి విద్యా బోధన కల్పించాలని ఆదివాసి సంఘాలు కోరుతున్నాయి. ఇక్కడ ఎంఈఓ ఇన్చార్జి వ్యవస్థగా ఉండి నాలుగు మండలాల బాధ్యతలు నిర్వహించడం పనికి మించిన భారంగా మారింది. గాడి తప్పిన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టే అధికారి ఇక్కడ లేకపోవడంతో ఉపాధ్యాయులు ఆడింది ఆటగా పాడిందే పాటగా మండల విద్యా వ్యవస్థ తయారీ అయిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏజెన్సీలో విద్య మిధ్యగానే మిగులుతుందని ప్రభుత్వం జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని గిరిజన విద్యను గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండలానికి నూతన బదిలీల్లో సీనియర్ హెచ్ఎం లను ఇంచార్జ్ ఎంఈఓ గానైనా నియమించి మండల విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

## ఉపాధిహామీ కార్మికులకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమరం కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధి కార్మికులు వేసవి కాలంలో మండు వేసవి తట్టుకొని ఉపాధి హామీ పని చేస్తుంటే గతంలో మాదిరిగా వేసవి భత్యం, గడ్డపార, మంచినీరు లాంటి చార్జీలు మొత్తం చెల్లించేవారని ప్రస్తుతం వాటిని తీసేసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. నెలలకొద్దీ చేసిన పనికి బిల్లులు చెల్లించకుండా పొమ్మనకుండా పొగ పెట్టే ప్రయత్నం చేస్తే కార్మికులు ఉపాధి హామీ పనికి రాకుండా ఉపాధి హామీ పథకం నిర్వీర్యం అవుతుందని వారు అన్నారు. రెండు నెలలుగా ఉపాధి హామీ బిల్లులు చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుందని ఉపాధి కూలీలు డబ్బులు రాక కుటుంబాలు పోషించుకోలేక పిల్లలను చదివించుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే చెల్లించాలని లేనియెడల ఉపాధి హామీ కార్మికులతో మండల కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఊకె నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24న ఏరియా వర్క్‌షాప్ సొసైటి ఎన్నికలు

**- మహిళా క్యాటగిరిలో ఏకగ్రీవంగా ఎన్నికైన పద్మావతి**
**- ముమ్మరంగా ప్రచారం చేస్తున్న ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షులు రజాక్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్ ఉద్యోగుల క్రెడిట్ సొసైటీ ఎలక్షన్స్ ఈ నెల 26 నిర్వహించనున్నారు. వర్క్ షాప్ నందు సొసైటీ డైరెక్టర్ ఏడు (7) స్థానాలకు పోటీ చేయుచున్నారు. అందులో భాగంగా మహిళ రిజర్వేషన్ ఒకటి (1) ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ ఒకటి(1), జనరల్ కేటగిరీలో ఐదు(5) మొత్తం ఏడుగురు(7) డైరెక్టర్లు, ఐన్టియుసి ప్యానెల్ ద్వారా ఏడుగురు(7) పోటీ చేయడం జరుగుచున్నది. మహిళా క్యాటగిరిలో ఐన్టియుసి నుండి పద్మవతి పంప్‌ఆపరేటర్, ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి ఏరియా ఉపాధ్యక్షులు ఎండి.రజాక్ సోమవారం విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ (1), జనరల్ కేటగిరీలకు (5) బుధవారం రోజున ఎలక్షన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టి కేటగిరిలో (1) జి.దుర్గాప్రసాద్ టర్నర్, బీరువా గుర్తుపై, జనరల్ కేటగిరీలో బాబుదిన్ టెండల్ బకెట్ గుర్తుపై, సంఘవిర ఐమంత్స్ ఎలక్ట్రిషన్ డీజిల్ పంపు గుర్తుపై, శ్రీకాంత్ శర్మ ఎలక్ట్రిషన్ ఫ్లైయింగ్ ప్యాన్ గుర్తుపై, మేంగాని అశోక్ ఎలక్ట్రిషన్ కొబ్బరికాయ గుర్తుపై, బి.ఎం.ఎస్ మిత్రపక్షంగా ఎస్.రామచంద్రరావు, ఫిట్టర్ గౌన్ గుర్తుపై సొసైటీ డైరెక్టర్లుగా పోటీ చేయుచున్నారని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ఎం.డి.సత్తార్ పాష, చిలక రాజా, గోపి కుమార్, కోటేశ్వరరావు సూపర్వైజర్లు, నాగ మోహన్, రమేష్ బాబు, భానుచందర్, యాకుబుద్దీన్, బిఎంఎస్ నాయకులు టీఎస్ పవన్ కుమార్, కాసర్ల మోహన్, లిక్కి చంద్రశేఖర్, ఐఎన్టియూసి నాయకులు కిరణ్ కుమార్, సుందర్‌రాజ్, దేవేందర్, సత్యనారాయణ, నరసింహారావు, రమేష్, మహేష్, గుగ్గిల శ్రీనివాస్, కాజా పాషా, కొప్పుల కుమార్, జడల చంద్రశేఖర్, నరేష్, ప్రవీణ్ కుమార్, రాంధాని, సారా సమ్మయ్య, కనకయ్య, యు.శంకర్. మిత్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.



## వికె-7, జికె ఓసిలకు త్వరగా అనుమతులిప్పించాలి

**- నిరుద్యోగ యువతకు చేయుతనివ్వాలి**
**- బిఎంఎస్ ఏరియా ఉపాధ్యాక్షులు మొగిలిపాక రవి**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కొత్తగూడెం ఏరియాలో నూతనంగా ఏర్పాటు కానున్న వికె–7 ఓసి, జికె ఓసిలను త్వరగా అనుమతులు లభించే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డిని బిఎంఎస్ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యాక్షులు మొగిలిపాక రవి కోరారు. సోమవారం హైద్రాబాద్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి పట్టుశాలువాతో సత్కరించిన అనంతరం వినతిపత్రాన్ని అందించారు. జికె ఓసి బొగ్గుగని త్వరగా ప్రారంభం అయినట్లయితే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా అనేక కుటుంబాలకు జీవనోపాధి కలుగుతుందని తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి కిషన్‌రెడ్డి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ఎబికెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, నాగప్రసాద్, కె.మోహన్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభించిన అమర్లపూడి రాము..



దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలో సోమవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు ఆమర్లపూడి రాము జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని ఈ దిశలో ప్రజా సమస్యల పరిష్కారానికి మండల నాయకులు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ దిశలోనే రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పార్టీ కార్యకర్తలు దృష్టి సారించి రైతులకు అండదండలుగా ఉండే దిశలో కార్యకర్తలు పని చేయాలన్నారు సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించి గిరిజనులకు గిరిజనేతలకు పోడు భూములు పంచిన ఘనత పార్టీ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకురాలు తోడెం దుర్గమ్మ, మండల నాయకులు పందురి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ ఇన్వాలిడేషన్/ మరణించిన కార్మికుల వారసులకు

**– కారుణ్య నియామక పత్రాల అందచేసిన జిఎం ఎం.షాలేంరాజు**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్/ మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేంరాజు సోమవారం కారుణ్య నియామక పత్రాల అందచేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సంస్థ సి ఎండి ఆదేశాల మేరకు 2018 సంవత్సరము నుండి కారుణ్య నియామకాలను జరుగుతున్నవని, ఈ నెలలో “18” మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కారుణ్య నియామక పత్రాలు అందుకున్న వారికీ శుభాకాంక్షలు తెలుపుతు ఇచ్చిన ఈ అవకాశాన్ని శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని రానున్న రానున్న కాలంలో విద్యార్థులకు తగిన స్థాయిలో ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు. కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి నేటి వరకు కొత్తగూడెం ఏరియాలో 565 మందికి కారుణ్య నియామక పత్రాలు అందచేశామని వారు కంపనిలో బదిలీ వర్కర్ లాగ నియమకాము అయ్యి కంపనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించినవారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారన్నారు. మరీ ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగమును పొందిన వారసులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞులై ఉండాలన్నారు. ఈ





కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం జి.వి.కోటిరెడ్డి, సీనియర్ పిఓ ఎం.మురళి, గుర్తింపు సంఘం ఏఐటియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కె.రాములు, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, జూనియర్ అసిస్టెంట్ కే.అరవింద్, సింగరేణి కోఆర్డినేటర్ సాగర్ పాల్గొన్నారు.

# సి.ఈ.ఆర్‌క్లబ్‌లో విజ్ఞాన కేంద్రాన్ని పునఃప్రారంభించిన జిఎం



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ సి.ఈ.ఆర్ క్లబ్‌లో గల స్టడీ సెంటర్‌ను మరమ్మతులు చేయించి ప్రొఫెసర్ జయశంకర్ విజ్ఞాన కేంద్రం పేరుతో సోమవారం పున ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజు, కొత్తగూడెం ఏరియా సేవ అధ్యక్షురాలు జి.మధురవాణి షాలేంరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషకరంగా ఉందని చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్నా నిరుద్యోగ యువత ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సింగరేణి, ఇతర గవర్నమెంట్ ఉద్యోగ నోటిఫికేషన్‌లలో పేర్కొన్న ఉద్యోగాలకు అత్యుత్తమ ప్రతిభతో ఉత్తీర్ణత సాధించుటకు ఎంతగానో సహాయపడుతుందన్నారు. కావున నిరుద్యోగ యువతను ఈ యొక్క కేంద్రం నందు శ్రద్ధతో హాజరై వారి యొక్క విజ్ఞాన పరిజ్ఞానాన్ని మరియు విద్యా నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని తద్వారా అత్యున్నత ఉద్యోగ అవకాశాలను పొందుకోవాలన్నారు. అనంతరం ఈ విజ్ఞాన కేంద్రంకు కావాల్సిన సివిల్ పనులను అలాగే కావాల్సిన ఏ ఇతర సదుపాయాలను సమకూర్చవలసినదిగా సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం జి.వి.కోటిరెడ్డి, సీనియర్ పిఓలు ఎం.మురళి, జి.సంఘమిత్ర, గుర్తింపు సంఘం ఏఐటియుసి కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వి.శ్రీనివాసరావు, సింగరేణి కోఆర్డినేటర్ సాగర్, సేవ సెక్రెటరీ వై.అనిత, విజ్ఞాన కేంద్రం నందు శిక్షణ పొందిన పూర్వ విద్యార్థులు, ఇతర అధికారులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి నైనీ ప్రాజెక్టుకు పూర్తి సహకారం

**– త్వరలోనే అటవీ భూమి బదలాయింపునకు అన్ని చర్యలు**
**– ఒడిశా రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పీసీసీఎఫ్‌తోనూ సీఎండీ భేటీ**
**– సిఎండి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్**
**– మూడు నెలల్లో నైనీ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం– సీఎండీ ఎన్.బలరామ్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి సంస్థ ఒడిశా రాష్ట్రంలో చేపట్టిన నైనీ బొగ్గు గని నుంచి ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం చివరి నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ బొగ్గు ఉత్పత్తి ప్రారంభమయ్యే విధంగా, అలాగే నైనీ సమీపంలో నిర్మించతలపెట్టిన థర్మల్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన స్థలం గుర్తింపు కోసం సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇందుకోసం సోమవారం ఆయన ఒడిశాలో ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జెనాతో ప్రత్యేకంగా సమావేశమై నైనీ బ్లాక్‌కు సంబంధించి అన్ని అనుమతులు లభించిన విషయాన్ని.. అలాగే రెండో దశ అటవీ అనుమతుల్లో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా సింగరేణి చర్యలు తీసుకుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగా వన్య ప్రాణి నిర్వహణ ప్రణాళికలో పొందుపరిచినట్లుగా రూ.39 కోట్లను కూడా డిపాజిట్ చేశామని.. దీంతో ఇప్పటి వరకు రూ.180 కోట్లను పూర్తిగా ప్రభుత్వానికి చెల్లించినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు ప్రారంభం కోసం కావాల్సిన 783 హెక్టార్ల అటవీ భూమిని సింగరేణికి బదలాయించాలని కోరారు. సింగరేణి ఆధ్వర్యంలో నైనీ ప్రాజెక్టుకు సమీపంలో 1600 (2 × 800) మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జెనా మాట్లాడుతూ.. సింగరేణి నైనీ ప్రాజెక్టు నుంచి



బొగ్గు ఉత్పత్తి ప్రారంభానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలను పూర్తిగా అందజేస్తామని హామీ ఇచ్చారు. అటవీ భూమిని వీలైనంత త్వరగా అప్పగించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. అనంతరం ఆయన ఒడిశా రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఒడిశా ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఇడ్కో ) ఛైర్మన్ హేమంత్ శర్మను కలిశారు. సింగరేణి త్వరలోనే నైనీ నుంచి బొగ్గు ఉత్పత్తి చేపట్టనుందని.. అయితే ఈ బొగ్గును సింగరేణి థర్మల్ విద్యుత్ అవసరాలకు వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో నైనీ గనికి 50 కిలోమీటర్ల దూరంలోనే 1600 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు.. ఇందుకోసం సింగరేణి ఉన్నతాధికారుల బృందం గతంలో ఒడిశాలో పర్యటించి 4 ప్రదేశాలను పరిశీలించిందని వివరించారు. 800 ఎకరాల స్థలం అవసరం ఉంటుందన్నారు. సంబంధిత భూములకు సంబంధించిన ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం కావాలని కోరారు. దీనిపై స్పందించిన హేమంత్‌శర్మ సింగరేణి పరిశీలించిన స్థలాలపై ఇడ్కో సీజీఎం(ల్యాండ్) సరోజ్‌కుమార్ సేథీతో మాట్లాడారు. సింగరేణికి సహకారం అందించాలని సూచించారు. అనంతరం ఒడిశాలో ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ సుశాంత్‌నందాను సింగరేణి సీఎండీ కలిశారు. అటవీ భూమిని బదలాయించాలని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం సింగరేణి సీఎండీ మాట్లాడుతూ.. అటవీ భూమి బదలాయింపు జరిగితే 3 నెలల్లో బొగ్గు ఉత్పత్తి మొదలవుతుందని పేర్కొన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ ప్లాంట్‌ను ఒడిశాలో ఏర్పాటు చేస్తే సంస్థకు ఆర్థికంగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నైనీ జీఎం తుమ్మలపల్లి శ్రీనివాసరావు, జీఎం (ఎస్టేట్స్) బండి వెంకటయ్య, చీఫ్ ఆఫ్ పవర్ ప్రాజెక్ట్స్ విశ్వనాథరాజు, ప్రాజెక్టు ఆఫీసర్ ఎస్.మజుందార్, ఎస్ఈ(మైనింగ్) ప్రవీణ్ కశ్యప్, తదితరులున్నారు.

# హవ్వ!బొగ్గుగనుల ప్రైవేటీకరణ

**– బడా బాబులకోసమే కేంద్రం కొత్త పాలసీ**
**– యూనియన్‌లు పోరాడాలి**
**– రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – బొగ్గుగనుల వేలాన్ని, ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి తెలిపారు. బొగ్గుగనుల ప్రైవేటికరణ లేదన్న మోడీ దేశ ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ, మిత్రులకోసం ప్రైవేటికరణ గేట్లు ఎత్తారని ఆరోపించారు. తెలంగాణకు చెందిన కిషన్‌రెడ్డికి బొగ్గుగనులశాఖ కేటాయించి, మన కంటిని వేలుతోనే పొడుస్తున్నట్లు కిషన్‌రెడ్డి ద్వారా ఈ వేలంతంతు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణా బిడ్డగా కిషన్‌రెడ్డి ఈ ప్రయత్నం అడ్డుకోవాలని ఖురేషి హితవు పలికారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపరిచేందుకు మంత్రిగా కిషన్‌రెడ్డి కృషి చేయాల్సిందిపోయి మోడీ చెప్పినట్లు తలూపి,బొగ్గుగనుల వేలాన్ని చేపట్టడం విచారకరమన్నారు. ఇప్పటికైనా కిషన్‌రెడ్డి వేలాన్ని నిలిపివేయాలని కోరారు. బిడ్‌లో సింగరేణి సైతం పాల్గొనేలా చేయటం సిగ్గుచేటని రాష్ట్రంలో ఉన్న బొగ్గుగనులను సింగరేణికి కేటాయించాలని,దీనివల్లా ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రైవేట్ పరం చేసిన సత్తుపల్లి, కోయగూడెం, రామకృష్ణ పురం ఓసీలను తిరిగి సింగరేణి సంస్థకే అప్పగించాలన్నారు. సింగరేణి ఉద్యోగులు, కార్మికులు నానాటికి తగ్గిపోతున్నారని, వేలం వల్ల మరింత తగ్గి కొలబెల్ట్ ఏరియా లో నిరుద్యోగులు పెరిగి, అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయన్నారు. తెలంగాణా బిడ్డగా కిషన్‌రెడ్డి తెలంగాణ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పర్చాలని గండి కొట్టారాదాన్నారు. సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకమైన నేపథ్యంలో గుర్తింపు, ప్రాతినిధ్య యూనియన్ సంఘాలు పోరాటాల ద్వారా సింగరేణిని రక్షించుకోవాలని కోరారు.ఈ పోరాటంలో అందరం భాగస్వాములం అవుదామాన్నారు.



# సింగరేణి నైనీ ప్రాజెక్టుకు పూర్తి సహకారం

**-త్వరలోనే అటవీ భూమి బదలాయింపునకు అన్ని చర్యలు**
**-సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ విజ్ఞప్తిపై ఒడిశా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**
**- ప్రదీప్ కుమార్ జెనా సానుకూల స్పందన**
**-మూడు నెలల్లో నైనీ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం**
**-సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థ ఒడిశా రాష్ట్రంలో చేపట్టిన నైనీ బొగ్గు గని నుంచి ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం చివరి నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ బొగ్గు ఉత్పత్తి ప్రారంభమయ్యే విధంగా, అలాగే నైనీ సమీపంలో నిర్మించతలపెట్టిన థర్మల్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన స్థలం గుర్తింపు కోసం సంస్థ ఛైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇందుకోసం సోమవారం ఆయన ఒడిశాలో ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జెనాతో ప్రత్యేకంగా సమావేశమై నైనీ బ్లాక్కు సంబంధించి అన్ని అనుమతులు లభించిన విషయాన్ని అలాగే రెండో దశ అటవీ అనుమతుల్లో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా సింగరేణి చర్యలు తీసుకుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగా వన్య ప్రాణి నిర్వహణ ప్రణాళికలో పొందుపరిచినట్లుగా రూ.39 కోట్లను కూడా డిపాజిట్ చేశామని, దీంతో ఇప్పటి వరకు రూ.180 కోట్లను పూర్తిగా ప్రభుత్వానికి చెల్లించినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు ప్రారంభం కోసం కావాల్సిన 783 హెక్టార్ల అటవీ భూమిని సింగరేణికి బదలాయించాలని కోరారు. సింగరేణి ఆధ్వర్యంలో నైనీ ప్రాజెక్టుకు సమీపంలో 1600(2 %ఇ%800) మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జెనా మాట్లాడుతూ.. సింగరేణి నైనీ ప్రాజెక్టు నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలను పూర్తిగా అందజేస్తామని హామీ ఇచ్చారు. అటవీ భూమిని వీలైనంత త్వరగా అప్పగించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు.అనంతరం ఆయన ఒడిశా రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఒడిశా ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ (ఇడ్కో ) ఛైర్మన్ హేమంత్ శర్మను కలిశారు. సింగరేణి త్వరలోనే నైనీ నుంచి బొగ్గు ఉత్పత్తి చేపట్టనుందని.. అయితే ఈ బొగ్గును సింగరేణి థర్మల్ విద్యుత్ అవసరాలకు వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో నైనీ గనికి 50 కిలోమీటర్ల దూరంలోనే 1600 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఇందుకోసం సింగరేణి ఉన్నతాధికారుల బృందం గతంలో ఒడిశాలో పర్యటించి నాలుగు ప్రదేశాలను పరిశీలించిందని వివరించారు. 800 ఎకరాల స్థలం అవసరం ఉంటుందన్నారు. సంబంధిత భూములకు సంబంధించిన ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం కావాలని కోరారు. దీనిపై స్పందించిన శ్రీ హేమంత్ శర్మ సింగరేణి పరిశీలించిన స్థలాలపై ఇడ్కో సీజీఎం(ల్యాండ్) సరోజ్ కుమార్ సేథీతో మాట్లాడారు. సింగరేణికి సహకారం అందించాలని సూచించారు. అనంతరం ఒడిశాలో ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ సుశాంత్ నందాను సింగరేణి సీఎండీ కలిశారు. అటవీ భూమిని బదలాయించాలని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం సింగరేణి సీఎండీ మాట్లాడుతూ అటవీ భూమి బదలాయింపు జరిగితే మూడు నెలల్లో బొగ్గు ఉత్పత్తి మొదలవుతుందని పేర్కొన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ ప్లాంట్ ను ఒడిశాలో ఏర్పాటు చేస్తే సంస్థకు ఆర్థికంగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నైనీ జీఎం శ్రీ తుమ్మలపల్లి శ్రీనివాసరావు, జీఎం (ఎస్టేట్స్) బండి వెంకటయ్య, చీఫ్ ఆఫ్ పవర్ ప్రాజెక్ట్స్,విశ్వనాథరాజు, ప్రాజెక్టు ఆఫీసర్ ఎస్.మజుందార్, ఎస్ఈ(మైనింగ్) ప్రవీణ్ కశ్యప్ తదితరులు సీఎండీ వెంట ఉన్నారు.

## విద్యుత్ సమస్యలపై విద్యుత్ ప్రజావాణి

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- టిజి ఎన్ పిడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరు కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యుత్ సమస్యలపై విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినట్లు ఆపరేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు బి .బీకామ్ సింగ్ తెలిపారు. దీనిలో భాగంగా మండల పరిధిలో సెక్షన్(ఏఈ) , ఇ.ఆర్.ఓ. పరిధిలో ఇ.ఆర్.ఓ, సబ్-డివిజన్ పరిధిలో సబ్-డివిజన్(ఏడిఈ ), డివిజన్ పరిధిలో డివిజన్(డిఈ) కార్యాలయాల్లో ఉదయం 10:00 నుండి 01:00 వరకు విద్యుత్ ప్రజావాణి నిర్వహించామని తెలిపారు,.అదేవిధంగా జిల్లా పరిధిలో సర్కిల్(ఎస్ఈ) సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయంలో మధ్యాహ్నం 03:00 నుండి 05:00 వరకు నిర్వహించబడిందన్నారు.ఈ విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో, పలు విద్యుత్ సమస్యల పై విద్యుత్ వినియోగదారులు ద్వారా 8 ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఫిర్యాదులు పరిశీలించి, పరిష్కారం కొరకు తగు చర్యలు తీసుకొనబడునన్నారు.







## జిల్లా సమస్యలపై సామాజిక కార్యకర్త వై. శ్రీనివాస్ కలెక్టర్ కు వినతి పత్రం.

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)ః జిల్లా సమస్యలపై సామాజిక కార్యకర్త వై. శ్రీనివాస్ సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ పాల్వంచ లో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లోపలి భాగంలో ఇన్ గెట్ అవుట్ గెట్ల వద్ద వర్షాకాలం సమయంలో మూడు అడుగుల లోతులో నీరు నిలువ ఉండటంతో ప్రయాణికులకు రాకపోకలు చేసే సమయంలో తీవ్ర అసౌకర్యం కలుగుతుందన్నారు. జిల్లాలోని దమ్మపేట, చంద్రుగొండ, అశ్వాపురం, బూర్గంపాడు, బయ్యారం మండల కేంద్రాలలో ఉన్న బస్టాండ్ ఆవరణలు ఉన్నప్పటికీ నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ప్రయాణికులు వృద్ధులు, మహిళలు, చంటిపిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు, వివిధ వ్యాధులతో వైద్యశాలలకు వెళ్లే రోగులు రోడ్లపై పడిగాపులు కాస్తూ వేసవికాలం ఎండలకు వర్షాకాలం వర్షాలకు చలికాలం చలికి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. వెంటనే ఆ బస్ స్టేషన్ ప్రాంగణాలకు బస్సులు వెళ్లే విధంగా చూడాలని కోరారునేషనల్ హైవే రోడ్డు కొత్తగూడెం నుండి పాల్వంచ మీదుగా భద్రాచలం వచ్చి పోయే వాహనాలు ప్రమాదాలకు కారణం హైవే రహదారి మధ్యలో నిలువు గీత లాగా ఎత్తు పల్లాలు ఏర్పడి ప్రమాదాలకు కారణమవుతున్నాయన్నారు. పాల్వంచ పట్టణంలోని రెజీనా స్కూల్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు, కార్లు ప్రమాదాల కు గురి కాగా ద్విచక్ర వాహనదారులు సెంటర్ డివైడర్ కు తల తగిలి అక్కడికక్కడే మృతి చెందిన ఘటనలు ఉన్నాయని కార్లు కూడా ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు కాగ ప్రాణాలతో బయటపడినటువంటి ఘటనలు ఉన్నాయి తక్షణమే ఆ రహదారి పనులు ఎత్తుపల్లాలు లేకుండా చేయించాలని కోరారు.పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ గతంలో టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉండటం వలన ఇరు ప్రాంతాల వారికి సౌలభ్యంగా ఉండేది కానీ రూరల్ పోలీస్ స్టేషన్ కిన్నెరసాని గ్రామంలో పెట్టడంతో సంఘం, దంతెలబోరా, నాగారం జగన్నాథపురం, ఈ ప్రాంత ప్రజానీకానికి దూరం పెరగడంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్నదన్నారు. ఈ ప్రజానీకానికి సౌలభ్యంగా ఉండేందుకు మరో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ పరిశీలించి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.